మదన్‌బాబు

# వజ్రసింహాసనం

# విజయసింహ

"కాపాలికా! నువ్వు ఎంత శ్రమపడినప్పటికీ ఫలితం వుండదు. ఇప్పటికి నేను నీ కిచ్చిన వరాలతో సంతృప్తి పడటం మంచిది. అనవసరంగా అత్యాశకుపోయి కోరి ఆపదల పాలుగాకు." కాపాలికుడి ముందు ప్రత్యక్ష మయి వున్న చండీమాత.

"అమ్మా చండీ! నువ్వే నీ భక్తుడనయిన నన్ను ఈ విధంగా శపించడం తగదు. సర్వసిద్ధులూ పొందడానికి నేను చేయవలసింది ఏమిటో తెలియచేయ్. ఆ కార్యం ఎంత కష్టతరమయినప్పటికీ నేను సాధించటానికి ప్రయత్నిస్తాను."

"కాపాలికా! ఇక నీ ఖర్మ ఎలా వుంటే ఆలా జరుగుతుంది జాగ్రత్తగా విను....దైవాంశ సంభూతుడయిన మానవ క్షత్రియ యువకుడిని తెచ్చి నిండు అమావాస్య రోజు నా విగ్రహం ఎదుట బలి యివ్వాలి. ఆ రక్తంతో నా విగ్రహాన్ని అభిషేకించగలగాలి. అప్పుడు నేను ప్రత్యక్షమై

నువ్వు కోరిన సర్వసిద్ధులూ ఇవ్వగలను" అంటూ అదృశ్యమయింది చండీమాత. అప్పటివరకు వింతకాంతితో వెలుగుతూ వుండిన ఆ గుహ అంతా చీకటితో నిండిపోయింది.

హ్హ... హ్హ.... రేయ్ ధర్మపాదా! నీ మీద కక్ష సాధించేందుకు అవసరమయిన శక్తి సమకూర్చుకుంటున్నాను. నిన్ను సర్వనాశనం చేయంటే ఈ కాపాలకుడు విశ్రమించడు." అంటూ ఆ గుహాంతర్భాగం ప్రతిధ్వనించిపోయేలా వికటాట్టహాసం వెలువరించాడు అతడు.

కాస్త అవతలగా నిల్చుని భయంతో గజగజ లాడుతున్న నవయవ్వనవతి అయిన ఒక సుందరిని సమీపిం కాపాలకుడు.

"జ్వాలా! వెంటనే మనకు దైవాంశ సంభూతుడయిన క్షత్రియ యువకుడు కావాలి. దేవి కరుణించింది జ్వాలా.... కరుణించింది. శపోదనుడయిన ఆ ధర్మపాదుడిని సర్వనాశనం చేయడానికి మార్గం లభ్యమయింది." గంభీరంగా పలికాడు అతడు.

"చిత్తం నాన్నగారూ! మీ కుమార్తెకు జరిగిన అవమానానికి ప్రతీకారం చేయడంకోసం మీరు పడుతున్న శ్రమ నా కర్థమవుతూనే వుంది" వినయంగా అంటూ ఆ మందిరంలోంచి మరో గదిలోకి నడిచింది జ్వాల.

ఆమె వయస్సు సుమారు పాతిక సంవత్సరాలు ఉండవచ్చు. అందంగానే వున్నప్పటికీ ముఖంలో విపరీతమయిన దైన్యం చోటుచేసుకుని వుంది ఆమె మేనీ సంపద వర్ణనాతీతం. పిరుదులమీద పడుతున్న కురులు జారవిడిచి ఉంది జ్వాల. కాపాలకుడి ఏకయాక సంతానం జ్వాల.



తండ్రి మాటలతో గతంలోకి వెళ్ళింది జ్వాల మనస్సు ........సుమారు మూడు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన అది. ఇప్పటికీ ఆమె మరచిపోలేక పోతోంది.

ఉజ్జయినీ అరణ్యాల్లోని భయంకరమయిన పర్వత గుహల్లో చండీదేవిని వుపాసిస్తూ తన కుమార్తెతో కాలం గడిపేవాడు కాపాలకుడు. స్వతహాగా అతడు మంచివాడే అయినప్పటికీ కొన్ని కోరికలు అతడిని ఆ విధంగా మార్చాయి. అతడి వెంట జ్వాల తల్లిప్రేమ తెలియక పోవడంతో ఎంతో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో పెరిగింది.

యౌవ్వనంలో వున్న జ్వాలకు తండ్రి తప్ప మరో పరపురుషుడు తెలీదు. కానీ తన శరీరంలో ఏర్పడుతున్న మార్పులతోబాటు ఓ విధమయిన తీయనిబాధకు హేతువు తెలుసుకోలేక మదనపడేది ఆమె

ఒకనాటి సాయం సమయాన గుహవద్ద నుండి ఒంటరిగా వెలుపలికి వచ్చింది జ్వాల ప్రకృతి రమణీయత ఆమె అంతరంగంలో రక-రకాల భావాలను తలెత్తేలా చేసింది.

క్రూరమృగ సముదాయంతో నిండి వుండే ఆ ఆరణ్య సౌందర్యాన్ని తిలకిస్తూ చాలా దూరం వచ్చేసింది జ్వాల

ఉన్నట్టుండి ప్రళయ ఘర్జనలను గుర్తుకు తెప్పించేలా వినవచ్చింది శార్దూలం యొక్క గాండ్రింపు

ఆదిరిపాటుతో భయవిహ్వల అయిన జ్వాల "కెవ్వు"మంటూ వెలువరించింది ఒక ఆర్తనాదాన్ని.

అప్పటికే ఆమెకు పదిగజాల దూరంలో మృత్యువులా నిల్చుని వుంది పెద్దపులి ఒకటి దాని క్రూరమైన చూపులు

తన మీదనే కేంద్రీ కృతమయి వుండటం ఆమెకు మరింత భయాన్ని కలిగించింది.

వెనక పాదాలను భూమికి త్రొక్కి వుంచి ముందరి కాళ్ళను గాల్లోకి ఎత్తింది క్రూరమృగం.

విపరీతమయిన భయాందోళనలతో మరో మారు పెద్దగా కేక పెట్టింది జ్వాల. ఇంతలో—

"శార్దూలా! ఆగు. అనుచితమయిన కార్యాలు చేయ కూడదని నీ కెంత చెప్పినా వినడంలేదు. ఇక నువ్వీ రూపంలో వుండతగవు ఈ క్షణం నుండి ఎవరికీ అప కారం చేయలేని శునక రూపంలో సంచరించు—" అంటూ ఎవరిదో పురుషుడి కంఠం మేఘ గంభీస్వరంతో విన వచ్చింది.

భయంతో కళ్ళు మూసుకున్న జ్వాల ఆ మాటలు వింటూనే కళ్ళు తెరిచి చూసింది. ఎదురుగా కాస్త దూర ములో పాతికపైన ముప్పైకిలోపు వయస్సులో వుండే ఒకతను నిల్చుని వున్నాడు. ఏదో అనిర్వచనీయమయిన ఆకర్షణ శక్తి అతడి వదనంలో చోటు చేసుకుని వుంది.

జ్వాల చూస్తూ వుండగానే ఆ వ్యక్తి తనవద్ద వున్న ఆ కమండలంలోని మంత్ర జలాన్ని ఆ పులిమీద చల్లాడు. క్షణాల్లో అది శుక రూపం దాల్చి రెక్కలు తపతప లాడిస్తూ గాల్లోకి ఎగిరిపోయింది.

జీవితంలో తాను చూసిన రెండవ పురుషుడు అతడే గావడంతో జ్వాల హృదయం ప్రకంపించ సాగింది.

ఇంతలో జ్వాలను వెదుక్కుంటూ వచ్చాడు



కాపాలకుడు. ఆ యిరువురికీ ఒకరిని గురించి మరొకరికి పరిచయంలేదు.

అమ్మా జ్వాలా! ఏమయింది?" అంటూ తీవ్ర దృక్కు లతో నవ్వుతూ నిల్చుని వున్న ఆ వ్యక్తిని చూస్తూ ప్రశ్నిం చాడు కాపాలకుడు.

"అదికాదు నాన్నగారూ—అసలు జరిగింది ఏమిటంటే —" అంటూ జరిగిన విషయాలు వివరంగా చెప్పింది జ్వాల.

ఆ మాటలకు కాస్త శాంతపడ్డాడు కాపాలకుడు.

"మీరు సమయానికి నా ఒక్కగానొక్క కుమార్తెను రక్షించారు. సంతోషం" అంటూ ఎంతో వినయంగా పలి కాడు కాపాలకుడు.

"కాపాలకోత్తమా! మీకు నే నెవరయిందీ తెలిపే అవకాశం లేదు. కానీ మీ ఇరువురూ నాకు తెలుసు. ధర్మం కోసం నా సర్వ శక్తుల్నీ వినియోగిస్తాను. ఇక వెళ్ళి రండి."

"ఇంతకీ మీ పేరు చెప్పారు కాదు—" అడిగాడు కాపాలకుడు.

"నన్ను ధర్మపాదుడంటారు ఈ అడవిలోనే ఒక ప్రచ్ఛన్న ప్రదేశంలో వుంటుంటాను."

"నాన్నగారూ! మీతో ఒక మాట చెప్పాలి" అంటూ ప్రక్కకు పిల్చుకుపోయింది జ్వాల.

"ఏమిటితల్లీ? ఏమయింది?" ఆశ్చర్యంగా అడిగాడు అతడు

"నాన్నగారూ! నేను వారిని ప్రేమిస్తున్నాను వివాహం

చేసుకోవడానికి అనుమతి యివ్వండి." అంటూ తన మనసులోని మాటను బయటపెట్టింది ఆమె.

కాపాలకోత్తమా! మీ కుమార్తె మనస్సులోని కోరిక నాకు తెలుసు కానీ అది సాధ్యంగాని విషయం. నేను సర్వసిద్ధులూ పొందిన వ్యక్తిని. ధర్మ రక్షణే నా జీవిత ధ్యేయం. ఇక వెళ్ళండి!" అంటూ ఆ చోటులోంచి అదృశ్యుడయ్యాడు అతడు.

ఊహించని అవమానం ఎదురు గావడంతో ఆ ప్రదేశం లోంచి జ్వాలను వెంటపెట్టుకుని నివాసం చేరాడతడు. ఆ క్షణం నుండి ధర్మపాదుడి మీద పగబట్టారా తండ్రీ కుమార్తెలు.

జరిగిన సంఘటనలు గుర్తుకు రావడంతో ధర్మపాదుడినే తలచుకుంటూ తన ఏకాంతమందిరంలోకి నడిచింది ఆమె. తండ్రి రాకకోసం ఎదురు చూస్తూ ఉండిపోయింది.

*　　*

అర్ధరాత్రి అయింది. ఎచ్చటా గాఢాంధకారం తప్ప ఎలాంటి వెలుగూ అగుపించడంలేదు. అమావాస్య రోజులు గావడంతో ఆకాశంలో నక్షత్రాలు సయితం అస్పష్టంగా ప్రకాశిస్తున్నాయి.

ఉజ్జయినీ కోట గోడ క్రింద యిరువురు యువకులు నిల్చుని వున్నారు. వారి ప్రక్కనే మరో వయస్సుమీరిన వ్యక్తి నిల్చుని వున్నాడు.

"విజయా! యిప్పటికే రాత్రి రెండవ యామం దాటిపోతూ ఉంది. ఇదే అనువయిన సమయం. రాజమందిరంలో ఎడమ భాగంలో వుండే నవరత్న ఖచితమయిన మందసంతో వుంటుందా గ్రంథం. ఎలాగయినా దాన్ని చేజిక్కించుకోగలిగితే నీ పట్టుదల నెరవేరగలదు. మన అందరి ఆశయాలూ సఫలీకృతం కాగలవు." వయస్సు మీరిన వ్యక్తి మెల్లగా చెప్పాడు.



వెంటనే ఆ యువకుల్లో ఒకతను తన భుజానికి వ్రేలాడుతూ వున్న త్రాటి చుట్టనుతీసి కోటగోడ మీది వుప్పరిగకు తగులుకునేలా విసిరాడు. రెండుసార్లు విఫలమైంది అతడి ప్రయత్నం.

"నాయనా విజయా! జాగ్రత్త ఆ రక్తదంతుడు సామాన్యుడు కాడు. పరమ పాపి. ఏ మాత్రం పసిగట్టినా యిక నువ్వు ఆ కిరాతకుడి చేతిలో బంధీగాక తప్పదు. అందులోనూ వాడికి కాపాలకుడనే మాంత్రికుడి అండదండలున్నాయి" చివరగా హెచ్చరించాడు ఆ వ్యక్తి.

"చిత్తం గురుదేవా మీ శిష్యుడి శక్తిసామర్ధ్యాలమీద మీకు విశ్వాసంలేదా!" అంటూ త్రాటిని పట్టుకుని పైకి ఎగ ప్రాకడం మొదలుపెట్టాడు. క్షణాలు భారంగా గడిచిపోతున్నాయి.

కొన్ని కారణాలను గురించి ఉజ్జయినీ అడవుల్లో వుంటూ వుండిన తన కుమార్తె జ్వాలతో కలిసి ప్రస్తుతం ఉజ్జయినీ ప్రభువయిన రక్తదంతుడనే అతడిని ఆశ్రయించాడు.

క్షత్రియుడే అయినప్పటికీ అత్యంత క్రూరుడుగావడంతో రక్తదంతుడంటే ప్రతి ఒకరికీ అసహ్యమే. అతనివంటి కిరాతకులు మరొకరెవరూ వుండరని కీర్తి గడించాడతడు.

కొన్ని సంవత్సరాల క్రితం ఉజ్జయినీ ప్రభువులయిన

విక్రమసింహుడిని అతని భార్యను బంధించి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్నాడు ఆ కిరాతకుడు. పసిబిడ్డ అయిన యువరాజు విజయసింహుడితో మంత్రి ఆనందవర్మ ఎలాగో కోటలోంచి తప్పించుకుని బయటపడ్డాడు.

ఆ రోజు మొదలు ఈ క్షణం వరకు ఆనందవర్మ, విజయసింహులు ఏమయ్యారో రక్తదంతుడికే గాదు ఉజ్జయినీ ప్రజలకు సయితం తెలీదు.

గతంలో జరిగిన సంఘటనలను గురించి ఆలోచిస్తూ చీకటిలో కోట గోడ ప్రక్కన నిల్చుని వుండిపోయాడు వృద్ధుడయిన ఆనందవర్మ.

ఇంతవరకు విజయసింహుడికి ఏ వివరమూ తెలీదు. అవిధంగా జాగ్రత్త వహించాడు ఆనందవర్మ.

రెండు ఘడియలకాలం తరువాత ఒక పెద్ద తాళపత్ర గ్రంథంతో త్రాటి సాయంతో క్రిందికి ప్రాకి వచ్చాడు విజయసింహుడు. త్రాటి నలాగే వదలిపెట్టి ముగ్గురూ చీకటిలో కలిసిపోయారు. నగరం వెలుపల ఒక చెట్టు క్రింద వున్న తమ అశ్వాలను అధిరోహించి అతని వైపు బయలుదేరారు వారు.

అప్పటికి రాత్రి నాలుగవ యామం ప్రారంభమయివుంది.

o o o

“గురుదేవా! రాత్రి ఎవరో చోరులు నా మందిరంలోకి ప్రవేశించారని స్పష్టంగా అర్థమవుతూనే వుంది. కానీ వారు ఏ విషయంగా యింతటి సాహసం చేసారో అంతుపట్టకుండా వుంది....” కాపాలకుడి మందిరంలోకి ప్రవేశించిన రక్తదంతుడు వినయాంజలి సమర్పిస్తూ నెమ్మదిగా చెప్పాడు.



అర్ధ నిమీలిత నేత్రుడై పద్మాసనంతో వుపవిష్టుడై వున్న కాపాలకుడు నెమ్మదిగా కళ్ళు తెరిచాడు కుమార్తె కాస్త దూరంలో ధ్యాన నిమగ్నమై వుంది అతడికు పూర్తి జ్వాల.

“రక్తదంతా! నీ అనుమానం నిజమే! రాత్రి నీ మందిరంలో జొరబడినది ఎవరోగాదు ఈ ఉజ్జయినీ వారసుడూ దేవీ వరప్రసాదిత కారణజన్ముడూ అయిన ఉజ్జయినీ యువరాజు విజయసింహుడు. అతడు నీ మందిరంలోకి ప్రవేశించడానికి చాలా ముఖ్య కారణం వుంది. కాళీ ప్రసాదమయిన నవనిధులను పొందే రహస్యాలు లభించబడిన తాళపత్ర గ్రంథంకోసం అతడు నీ మందిరంలోకి ప్రవేశించాడు అంతకు మించి అతడికి మరో అవసరం ఏదీ నీతో లేకపోయింది అతడి వెంట వుండిన వ్యక్తి ఇంతకు మునుపు ఈ ఉజ్జయినికి మంత్రిగా వ్యవహరించిన ఆనందవర్మ తప్ప మరెవరూ కాదు” గంభీరంగా ధ్వనించింది కాపాలకుడి కంఠం

ఆ వివరాలు వింటూనే రక్తదంతుడి ముఖం కళాహీనమయింది. శరీరం వణకడం మొదలుపెట్టింది. కొన్ని సంవత్సరాలుగా తాను వేగులను నియమించి వారికోసం అహర్నిశలూ వెదకిస్తూనే వున్నప్పటికీ శ్రమ ఎంతమాత్రం ఫలించకుండా పోయింది

“గురుదేవా! ఆ దుండగులుండే ప్రాంతం ఏదో మీకు తెలిస్తే వెంటనే తెలియచేయండి వారిని తక్షణం వధింపజేసే ఏర్పాట్లు చేస్తానని” నెమ్మదిగా పలికాడు రక్తదంతుడు.

రెండు క్షణాలు మౌనం వహించిన కాపాలకుడు కళ్ళు

మూసుకున్నాడు. కానీ అతడి శక్తికి మించిన పని అయింది వారుండే ప్రదేశం తెల్సుకోవడం. విపరీతమయిన రంగులు మారాయి అతడి ముఖంలో.

"రక్తదంతా! నేను ఎంత ప్రయత్నించినా ఆ ప్రదేశం ఏదో తెల్సుకోలేక పోయాను. కానీ ఈ ఉజ్జయినికి వంద క్రోసుల దూరంలోనే ఎక్కడయినా వుండే అవకాశం వుందని మాత్రం తెలియచేయగలను" అంటూ తన నిస్సహాయతను వ్యక్తం చేసాడు కాపాలకుడు.

"ఇక నా కర్తవ్యం ఏమిటో తెలియచేయండి!"

"రక్తదంతా! ప్రస్తుతం మనం చేయగలిగింది ఏదీలేదు. కొంతకాలం ఓర్పు వహించడం మంచిది. ఈలోగా ఆ ప్రదేశం ఏదో నేను తెల్సుకోవడానికి ప్రయత్నిస్తాను" అంటూ రక్తదంతుడి వద్ద సెలవు తీసుకుని తన కుమార్తెతో కలిసి బయలుదేరాడు కాపాలకుడు.

ఇప్పటివరకు ఎంతగానో ప్రయత్నించి ధర్మపాదుడి స్థానం ఏదో తెల్సుకోలేక పోయాడు అతడు.

ఆ విషయంగానే ప్రస్తుతం అతడు చండీయాగం నిర్వర్తించడానికి అవసరమయినవన్నీ సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నారు.

ఆ సమయానికి ఆ విషయాలు వదలి మరో సమస్యను గురించి ఆలోచిస్తూ తన మందిరం వైపు నడిచాడు రక్తదంతుడు.

○ ○ ○

ప్రశాంతమయిన వాతావరణంలో నిర్మింపబడిన ఆశ్రమం అది. దాదాపు పది వరకు పాకలవంటి కుటీరాలున్నాయి.



ఆ ఆశ్రమానికి ఎదురుగా పెద్ద కొండ గుహ వుంది. గుహ ముఖ ద్వారం వద్ద వికృతాకారంలో వుండే స్త్రీ చిత్రం చిత్రించబడి వుంది ఒక రాతి పలకమీద. ఆ గుహ ద్వారానికి అడ్డుగా ఆ పలకనే వుపయోగించి వున్నారు.

ఆశ్రమం లోపలేగాక ఆ గుహ పరిసరాల్లో సయితం ఎవరికీ అగుపించని రీతిలో మహా శక్తివంతమయిన కిరణాలు వలయాకారంలో పరిభ్రమిస్తున్నాయి

ఒక కుటీరంలోంచి వెలుపలికి వచ్చాడు ఆనందవర్మ. అతడి వెంట విజయసింహుడు అతడి మిత్రుడు మరో యువకుడు ఆనందవర్మను అనుసరించారు.

మువ్వురూ కలిసి పర్వత గుహను సమీపించారు. అప్పటివరకు మూతబడి ఉండిన ఆ ద్వారం ఒక్కసారిగా తెరచుకుంది. ఒక శబ్దాన్ని వెలువరిస్తూ లోపల అంతా చీకటిగా ఉంది.

"మిత్రమా ధర్మపాదా!" ఆనందవర్మ కంఠం భేరీ నినాదంలా ఆ గుహలో ప్రతిధ్వనించింది.

ఆశ్చర్యంగా చూస్తున్నారు ఆ యువకులు యిరువురూ. అప్పటికి కొన్ని సంవత్సరాలుగా ఆ ఆశ్రమంలోనే ఉంటున్నప్పటికీ కొంతమంది ఆటవికులయిన భిల్లులు, చెంచులు తప్ప మరెవరూ వారికి తెలీదు. వారు అపుడపుడూ సలహాకోసం ఆనందవర్మవద్దకు వచ్చేవారే తప్ప అన్యులు కాదు.

ఉన్నట్టుండి చీకటి అదృశ్యమయింది. ఆ గుహాంతర్భాగం నిండిపోయింది ఒక్కసారిగా వింత వెలుగుతో.

కళ్ళ ఎదుట ప్రత్యక్షమయిన వికృతాకారుడిని చూడ

గానే యువకులు అదిరిపడ్డారు. ఆ వికృతాకారం నోటి లోంచి స్రవిస్తోంది రక్తం.

"ధర్మపాదా! దయచేసి నీ వికృత రూపాల్ని కొంత సమయం అగుపించకుండాచేయ్" వేడికోలుగా చెప్పాడు ఆనందవర్మ.

భయంకరమయిన వికటాట్టహాసం గావిస్తూ ఆ వికృతాకారం ఒక్కసారిగా సాధారణమయిన మానవ రూపం దాల్చింది.

విజయసింహుడు అతడి మిత్రుడయిన కీర్తివర్మ ఆశ్చర్యపోయారు. జరుగుతున్న వింతేమిటో వారికి అంతు పట్టనే లేదు.

"మిత్రమా ఆనందవర్మా! మీరు వెళ్ళిన కార్యం సానుకూలమయిందా?" ప్రశ్నించాడా వ్యక్తి.

అతడే ఒకనాడు జ్వాలను రక్షించిన ధర్మపాదుడు.

"సాధించాడు విజయుడు. ఇకపై జరగవలసిన కర్తవ్యం కోసం నీ వద్దకు రావడం జరిగింది."

"మంచిది. అలా కూర్చోండి." అంటూ ఒకవైపు తన కుడిచేతిని చాపాడు ధర్మపాదుడు

మరు ఘడియలో ఆలస్యం కలిగించేలా వారికి ముగ్గురికీ మూడు ఉచితాసనాలు లభ్యమయ్యాయి

"నాయనా విజయసింహా! నీకు కొన్ని ముఖ్యమయిన రహస్యాలను తెలియజేయవలసి వుంది. నువ్వు ఎవరయిందీ నీకింతవరకు తెలీదు. నువ్వు ఉజ్జయినీ భావి అధినేతవు.

గతంలో పరిపాలిస్తూ ఉండిన నా మిత్రుడయిన విక్రమ



సింహుడి కుమారుడవు. రక్తదంతుడనే నీచుడు మాయోపాయంతో నీ తండ్రిని, నీ తల్లిని, సైన్యాధిపతిని బంధించి చెరసాలలో వుంచాడు. నా ద్వారా నీ తండ్రికి లభించని నవ నిధుల రహస్యాలను తెలియపరచే తాళపత్ర గ్రంథం అక్కడే ఉండిపోయింది.

ముఖ్యంగా నా వివరాలు తెలియచేయవలసిన అవసరం ఎంతయినా వుంది. నేను పాతాళ రాక్షస లోకాధిపతిని. విచిత్ర పరిస్థితుల్లో ఆ లోకమాత ఆగ్రహానికి గురి అయి శాప వశాత్తూ యింతకు ముందు మీరు చూపిన ఆకృతిలో ఉంటున్నాను ఇందుకు కారకుడు ఇందీవరుడనే రాక్షసుడు. వాడు మహామాయావి. అంతేగాదు, ఎన్నో అక్రమాలు చేస్తున్న దుష్టుడు.

నేను శాపగ్రస్తుడిని కావడానికి కూడా కారకుడు వాడే! నవ నిధులు మీ వంశంలోని వారెవరో ఒకరు పొందవలసి ఉంది. ఆ నవనిధులను పొంది వాటిని రక్షిస్తూన్న ఆ మహాతల్లి ఆశీర్వచనాలతో నా శాపవిముక్తిని కల్గించే అవకాశం ఉంది. ఈ విషయంగానే నా మిత్రుడయిన ఆనందవర్మకు కావలసిన అనుకూల వాతావరణం ఇక్కడ కలిపించాను ఈ ప్రదేశం దుష్టబుద్ధితో ప్రయత్నించేవారికి ఎవరికీ అగుపించదు, ఆ విధంగా ప్రయత్నించే వారు ముఖ్యంగా యిరువురున్నారు. ఒకడు ఆ ఇందీవరుడు. రెండు రక్తదంతుడికి గురువుగా వ్యవహరిస్తున్న కాపాలకుడు ఇక తక్కిన విషయాలు సవివరంగా నీకు సర్వశస్త్రాస్త్ర విద్యలను, సర్వశాస్త్రాలనూ నేర్పిన నీ గురువూ, మీ ఉజ్జయినీ పూర్వపు మంత్రి అయిన ఆనందవర్మ తెలియ

చేయగలడు. అతడి ఆజ్ఞానుసారం నువ్వు నడచుకోవలసి ఉంటుంది" అంటూ పలికిన ఆ వ్యక్తి అదృశ్యుడయ్యాడు. వెంటనే ఆ గుహలో చీకటి ఆవహించుకుంది. బరువుగా ఒక నిట్టూర్పు విడుస్తూ యువరాజు విజయసింహుడితోను అతడి మిత్రుడయిన కీర్తివర్మతోను గుహలోంచి వెలుపలికి కదిలాడు ఆనందవర్మ. అర్ధఘడియలోగా ముగ్గురూ ఆశ్రమంలోని ఆనందవర్మ నివాస కుటీరంలోకి నడిచారు.

ఆ ఆశ్రమంలో మరికొంతమంది యువకులుంటున్నారు. వారందరూ ఎవరయిందీ తెలియకపోయినా తన మిత్రులుగా స్వీకరించాడు విజయుడు.

అప్పటివరకు తన జన్మ రహస్యం తెలీకపోవడంతో విపరీతంగా బాధపడుతూ ఉండిన విజయుడు ఆ వివరాలు తెలియగానే ఎంతగానో సంతోషించాడు విజయుడు.

"గురుదేవా! ఇదంతా చాలా విచిత్రంగా ఉంది. ఇక మీదట నా కర్తవ్యమేమిటో నిర్ణయించండి. మీ ఆజ్ఞల్ని నిర్వర్తించడంలో ప్రాణాలకయినా తెగించగలను" అంటూ భీకరంగా ప్రతిజ్ఞ చేసాడు విజయుడు.

నాయనా విజయా! వెంటనే ఈ ప్రదేశంలోంచి మనం మరో చోటుకు బయలుదేరవలసి ఉంది సిద్ధంగా వుండండి." అంటూ అతడు తన నివాసం లోపలికి కదిలాడు.

కొద్ది క్షణాల తరువాత వెలుపలికి వచ్చాడు ఆనందవర్మ ఇప్పుడతడి వేషం పూర్తిగా యోగిపుంగవుడిలా ఉంది. అతడివద్ద తాళపత్ర గ్రంధంతోబాటు విచిత్రాకారంలో ఉండే ఒక శ్వేత దండం వుంది



అప్పటికి సాయంకాలము ప్రొద్దు గ్రుంకే సమయము కావస్తూ వుంది. చీకట్లు క్రమక్రమముగా ఆ పరిసరాల్ని ఆవరిస్తున్నాయి. ముగ్గురూ మౌనంగా ఉజ్జయిని వైపు ప్రయాణమయారు.

o o o

"చెలీ.... ఈ రోజు భూలోక విహారానికి వెళ్దామని అనుకున్నాం. అప్పుడే మరచిపోయావా." గంధర్వ రాకుమారి పద్మగంధిని సమీపిస్తూ ప్రశ్నించింది ఆమె చెలికత్తె కాంచనలత.

"లతా ...! ఏమిటో ఈ రోజు నా మనస్సంతా ఒకచే దిగులుగా ఉంది ఏదో విధంగా ఈ కార్యక్రమాన్ని ఆపుజేద్దామే" ప్రాధేయ పూర్వకంగా అంది పద్మగంధి. ఇరువద వర్షముల ప్రాయములో ఉండే పద్మగంధి అపురూవమైన అందగత్తె మాత్రమేగాక దేవీ భక్తురాలు కూడా. ఆమె దిగులుకు బలవత్తరమయిన కారణం ఉంది.

పద్మగంధి మాతృమూర్తి అయిన చిత్రమాలాదేవి యిప్పటికి పది సంవత్సరాలుగా నిశ్చల మూర్తిగా ఉంటోంది. ఈ రహస్యం ఎవరికీ తెలీదు. ఎందరో దేవవైద్యులు రహస్యంగా ప్రయత్నించి సాధ్యంగాక తమ ప్రయత్నాలను విరమించుకున్నారు.

"అలాగే చెలీ! యింతకీ నీ హృదయాన్ని అంతగా కదలించి బాధకు గురి చేసిన విషయము ఏమిటో" అడిగింది కాంచనలత.

"లతా....! కొంత సమయం నన్ను ఒంటరిగా వదలి వెళ్ళవే. ఆ విషయము ఇపుడు కాదు; సమయం వచ్చినపుడు తప్పకుండా చెప్తాను." అంటూ ఎంతో వేడికోలుగా పలికింది పద్మగంధి

అది గంధర్వ లోకంలోని పద్మగంధి విహరించే ఆమె ప్రత్యేక ఉద్యానభవనములోని స్ఫటిక శిలా నిర్మిత మంద పాంతభాగం.

ఇక పద్మగంధిని విసిగించకుండా ఆ ప్రదేశములోంచి వెనుదిరిగింది కాంచనలత రక-రకాల ఆలోచనలతో ఆ చోటులోంచి తన మాతృమూర్తి నివాసంవైపు బయలు దేరింది ఆమె.

ఇప్పటికి తానెంతగానో ప్రయత్నించింది ఆ రహస్యం తెలుసుకోవడానికి. కానీ తన తండ్రి తెలియ చేయక పోవడంతో నిస్పృహాయంగా ఉండిపోయింది పద్మగంధి.

చిత్రమాలాదేవి మందిరములోకి అన్యులెవరూ ప్రవేశించి మార్గం లేకుండా చేసాడు ఆమె తండ్రి.

ఉన్నట్టుండి పద్మగంధి హృదయంలో ఒక ఆలోచన కదలింది అదృశ్య రూపములో ఆ మందిరంలోకి ప్రవేశించ గలిగితే ఏదయినా రహస్యం తెలిసే అవకాశం ఉంటుందనే భావం ఆమె హృదయంలో చోటు చేసుకోవడంతో ఆ ప్రయ త్నంలోకి దిగింది ఆమె.

వెంటనే తన కంఠసీమలో ఉండే అపూర్వ మయిన దేవీ ప్రసాదితమయిన ఒక దివ్యహారాన్ని చేత్తో తాకి కళ్ళు మూసుకుని ఆ దేవిని ధ్యానించింది ఆమె.

స్వతహాగా అదృశ్య రూపం దాల్చగల శక్తి ఆమె



కుంది, కానీ ఎవరికీ ఆ విషయము తెలీకుండా ఉండాలనే అభిప్రాయముకో దేవి సాయాన్ని వాంచించి ఆమె. వెంటనే ఆ దివ్యహారంలోంచి ఉద్భవించిన కాంతి కిరణం ఆమె శరీరాన్ని తాకగానే అదృశ్యురాలయింది పద్మగంధి.

కావలి భటులకు సయితం అగుపించకుండా తన మాతృ మూర్తి మందిరములోకి ప్రవేశించింది ఆమె.

నవరత్న ఖచిత నిర్మితమైన హంస తూలికాతల్పంమీద ఒక స్త్రీ పద్మాసనా సీనురాలయి కూర్చుని ఉంది. ఆ తల్పా నికి ఎదురుగా ఒక గంధర్వ పురుషుడు రజితసింహాసనం మీద ఆసీనుడై ఆ స్త్రీ వంకనే చూస్తున్నాడు. వారినిద్దరినీ చూడగానే అదృశ్యరూపంలో ఉండే పద్మగంధి సజల నేత్రాలతో బాధపడింది. తన అశ్రువులను తుడుచుకుంటూ ఒక మూలగా వెళ్ళి నిల్చుంది కొంత సమయము తరువాత ఆ మందిరమంతా ప్రకంపించేలా వినవచ్చింది ఒక భయంకర వికటాట్టహాసం. అప్పటివరకు మౌనంగా కూర్చుని ఉండిన గంధర్వరాజు చలనం వచ్చిన వారిలా కంగారుగా తన పట్టమహిషి ముఖంలోకి తొంగి చూసాడు.

అప్పుడే ఆమెలో కూడా చలనం ఏర్పడింది. కంగారుగా తన భర్త వంక చూసింది.

"ప్రభూ...! ఆ నీచుడు ఈ రోజు కూడా వచ్చే సమయం అయినట్టుంది. ఈ దుర్మార్గుడి చిత్రహింసలు ఈ విధంగా ఎన్ని రోజులు భరించవలసి ఉంటుంది?" కంపిత స్వరంతో అడిగింది గంధర్వరాణి చిత్రమాలాదేవి,

"దేవీ....! ఈ కిరాతకుడి బాధ తొలగిపోయేది ఎపుడో తెలీడంలేదు మన చిరంజీవి పద్మగంధికి ఈ రహస్యం దాచి

ఉండడం రోజు-రోజుకూ ఎంతో దుర్లభంగా ఉంది." గంధర్వరాజు మాటలు పూర్తిగాకముందే ఆ మందిరములో ప్రత్యక్షమయాడొక విచిత్ర ఆకారుడయిన రాక్షసుడు.

"చిత్రమాలా—! ఇప్పటికయినా ఈ ఇందీవరుడి మాటను మన్నిస్తావా లేక మహా శక్తివంతుడునని గర్వపడే నీ భర్త మీది నమ్మకంతో యింకా చిత్రహింసలను భరించడానికి సిద్ధపడ్తావా—?" అంటూ మేఘ గంభీరస్వరంతో ప్రశ్నించాడు ఇందీవరుడు.

"ఛీ.... దుర్మార్గుడా—! పావనయావుండి ఎన్నో శక్తులను సంపాదించిన నువ్వు ఏ పాపకర్మలచేతనో ఈ రూపు దాల్చావు. ఇప్పటికింకా నీ బుద్ధులు మార్చుకోకుండా ఇలాంటి అరాచకచర్యలకు పాల్పడటం భావ్యం కాదు నీ అంతిమ సమయం దగ్గరపడే నువ్వీ విధంగా ప్రవర్తించడం" విపరీతమైన ఆవేశంతో పలికింది ఆమె.

"చిత్రమాలా—! నా అంతిమసమయం అంటూ యింత వరకు నిర్ణయంకాలేదు. నువ్వు నా దానివయ్యేంతవరకు నీకీ శ్రమ తప్పదు. నా శక్తి యుక్తులను అవమానిస్తావా. ఈ క్షణం నుండి నీ భర్తకు నోటి మాట కూడా వుండదు అనుభవించండి." అంటూ అచోటులోంచి అదృశ్యుడయాడు ఇందీవరుడు. అదృశ్యరూపంలో వుంచిన పద్మగంధి తనలో తానే కుమిలిపోతూ ఆ మందిరములోంచి దేవీ మందిరములోకి పరుగులుపెట్టింది.

"అమ్మా లోకమాతా—! జగజ్జననీ—! ఏమిటి మాకీ దురవస్థ? ఒక దుర్మార్గుడు గావిస్తున్న అకృత్యాలు చూస్తూ కూడా నువ్విలా మౌనం వహించడం ధర్మంగాదు. ఇందుకు



పరిష్కారం చూపకపోతే నేను ఆత్మాహుతి చేసుకోగలను." అంటూ విపరీతంగా రోదించడం ప్రారంభించింది పద్మగంధి

"కుమారీ పద్మగంధీ.... అనవసరంగా ఆవేదన పడకు. నువ్వు వెంటనే బయలుదేరి భూలోకంలోని ఉజ్జయినీ అరణ్యాల్లో ఉంటున్న ధర్మపాలుడనే వ్యక్తిని కలుసుకో. నీకన్ని వివరాలూ తెలీగలవు తక్షణం బయలుదేరు. నా ఆశీర్వాద బలం నీకు ఎపుడూ ఉంటుంది." అంటూ దేవి విగ్రహంలోంచి వినవచ్చాయి శాంతగంభీరస్వరంలో కూడిన మాటలు.

వెంటనే తన కళ్ళను తుడుచుకుని భూలోకం ప్రయాణమయింది గంధర్వ రాకుమారి పద్మగంధి.

* * *

అర్ధరాత్రి గావడానికి యింకా తక్కువగా ఉంది. కీచురాళ్ళ రొద కర్ణకఠోరంగా వుంది అటుప్రక్క సంచరించే వారినందరినీ భయకంపితులను గావిస్తోంది.

అది ఉజ్జయినీ రాజ్యానికి ఉత్తర దిశలో నున్న అత్యంత పురాతనమయిన శ్మశానవాటిక. ప్రస్తుతం ఎవరూ ఆ శ్మశాన వాటికను ఉపయోగించడము లేదు.

ఆ ప్రాంతానికి దగ్గరలోనే పాత ఉజ్జయినీ రాజ్యం యొక్క కోటగోడలు శిథిలమై వున్నాయి

"దివిటీ వెలిగించు విజయా! కీర్తివర్మా! నువ్వుకూడా భయపడకుండా నా వెంట రండి." అంటూ కందకంపంటి వల్లపు ప్రదేశాన్ని దాటి శిథిలమౌతూ వున్న కోటగోడల మొదటి ప్రాకారంవైపు అడుగులు వేసాడు ఆనందవర్మ.

ప్రతి క్షణానికీ జరుగుతూన్న విచిత్రమయిన మార్పులను గమనిస్తూ ఆనందవర్మ ఆజ్ఞప్రకారం దివిటీలు వెలిగించి పట్టుకొని కదిలాడు ముందుకు

అవతల ప్రక్కకు చేరుకోగానే కోటగోడకు మొదటి ప్రాకారంవద్ద అల్లుకుపోయిన ముళ్ళపొదల వద్ద ఆగాడు అతడు.

"విజయా! ఈ పొదలను తొలగించండి"

రెండు ఘడియల్లోగా విజయుడు తన ఒరలోని నిశిత కరవాలం యొక్క సాయంతో అల్లుకునిపోయిన ఆ ముళ్ళ తీగల పొదలను తొలగించాడు.

అక్కడ అగుపించిన ఆ విగ్రహాన్ని చూడగానే ఆశ్చర్యపోయాడు విజయుడు. విచిత్రాకారంలో ఉండే శిలావిగ్రహం ఒకటి అక్కడ ప్రతిష్ఠించబడి వుంది. పూజా పునస్కారాలు నోచుకోని ఆ విగ్రహంలో కళాకాంతులు లేవు సందేహంగా ఆ విగ్రహాన్నే చూస్తూ వుండిపోయాడు విజయుడు.

ఈలోగా ఆనందవర్మ తన వద్ద వుండే శ్వేతదండాన్ని చేతిలోకి తీసుకొని "జై వీరాభేతాళా!" అంటూ తమ ముగ్గురికి అవతలగా పెద్ద వృత్తాన్ని గీసాడు. వెనువెంటనే ఆ దండంలోంచి కొన్ని కాంతి కిరణాలు సూటిగా వెళ్ళి ఆ విగ్రహాన్ని తాకాయి. మరు ఘడియలో ఆ విగ్రహం లోంచి వెలువడింది దివ్య కాంతి ఒకటి!

"విజయా....! వెంటనే నీ కరవాలంతో నీ శరీరంమీద గాయం ఏర్పరచి అందులోంచి వెలువడే రుధిరంతో ఈ



ఈ విగ్రహాన్ని అభిషేకించు త్వరగా నాయనా...."

ఎందుకో అతడు ఆతురత కనబరిచాడు.

అప్పటికే విపరీతమయిన శబ్దాలు వికృతంగా వినరావటం మొదలుపెట్టాయి కందకం అవతలనుండి. ఏవో పైశాచిక శక్తులు గావిస్తున్న వికృత శబ్దాలు అవి. ముందు వెనుకలు ఆలోచించకుండా విజయుడు తన ఒరలోంచి వెలుపలికి లాగాడు కరవాలాన్ని. వెంటనే తీసి కుడితొడలో గాయం ఏర్పరచుకుని అందులోంచి స్రవించే రుధిరాన్ని దోసిలపట్టి ఆ విగ్రహం మీద చిలకరించడం మొదలుపెట్టాడు

రెండు ఘడియల తరువాత ప్రళయ భయంకరమైన శబ్దాలు వినవచ్చాయి. ఆటు తరువాత బంగారు కాంతితో మెరుస్తూన్న ఒక దివ్యాయుధం ఆ విగ్రహం యొక్క పాదాలముందు ప్రత్యక్షమయింది.

"నాయనా విజయా! నీ వంశంలో ఏడవవాడైన విక్రమార్క మహారాజు నాకు యజమాని అతడే నన్ను తన కోట రక్షణకు నను యిక్కడ నియమించాడు. కానీ కాలక్రమాన నామీద శ్రద్ధ మీవారికి నశించిపోయింది. తిరిగి యిన్ని సంవత్సరముల తర్వాత నా మీద నమ్మకంతో నన్ను ఆరాధించిన నీకు నా భేతాళ శక్తి కలిగిన దివ్యాయుధాని ప్రసాదిస్తున్నాను నీకు విజయం కలుగుతుంది" గంభీరంగా వినిపించాయి ఆ మాటలు భేతాళ విగ్రహము లోంచి.

"విజయా! ఆ చంద్రాయుధాన్ని స్వీకరించు. ఇకపద....

మీ కన్ని వివరాలూ సవిస్తరంగా అక్కడే మన స్థావరంలో తెలియగలవు." అంటూ వెనుదిరిగాడు ఆనందవర్మ.

"చిత్తం గురుదేవా!" భక్తి శ్రద్ధలతో భేతాళ విగ్రహం పాదాలవద్ద వుండే ఆ ఆయుధాన్ని అందుకున్నాడతడు.

విజయుడి తొడలోని గాయం కూడా అదృశ్యమయింది.

వెంటనే ముగ్గురూ ఆ ప్రదేశంలోంచి వెనుదిరిగారు

o o o

చుట్టూ అగ్నిజ్వాలలు మింటికెగసేలా అగుపిస్తున్న ప్రదేశమది. పెద్ద ద్వీపం కాకపోయినా ఆ ద్వీపంలో మానవ ప్రాణి లేకపోవడమేగాక ఎవరూ సంచరిస్తున్న జాడే తెలీడంలేదు

ద్వీపం మధ్య భాగంలో స్ఫటిక శిలా నిర్మితమయిన పెద్ద భవనముంది. ఆ భవనంలో పచార్లు చేస్తున్నాడు వికృతాకారంలో వుండే రాక్షసుడయిన ఇందీవరుడు. అతడు గంధర్వుడిగా వుండి ఎన్నో శక్తులను సంపాదించి ఒకే ఒక అనుచిత కార్యం చేయడం వలన బ్రహ్మరాక్షసుడిగా మారిపోయాడు. అప్పటినుండి పగ, ప్రతీకారాలు అతడిలో చోటు చేసుకోవడంతో ఎలాంటి దారుణమయినా చేయడానికి వెనుదీయడంలేదు.

ఉన్నట్టుండి ఒక విగ్రహం ముందుకు నడిచాడు ఇందీవరుడు. తన కుడిచేతిని ముందుకు చాపి మనసులో ఏదో ధ్యానించాడు.

"దీర్ఘదర్శీ వెంటనే నేను ధర్మపాదుడిని చూడాలి" ఉరిమినట్లుంది అతడి కంఠస్వరం. అతడి అంతరంగంలో రకరకాల ఆలోచనలు చోటు చేసుకుంటున్నాయి అప్రయ-



త్నంగా అతడి ఆలోచనలు పాతాళ రాక్షసకుమారి అయిన నవమోహిని మీదకు వెళ్ళాయి.

ఇంతలో ఆ విగ్రహం కన్ను తెరుచుకుంది అప్పటి వరకు చలనరహితంగా వుండిన ఆ కన్నులో రకరకాల దృశ్యాలు దృగ్గోచరం కాసాగాయి.

నదులు, కొండలు అడవులు, పల్లెలు, పట్టణాలు దాటిన దృశ్యాలు ఉజ్జయినీ అడవులను చూపిస్తూ ఆగిపోయింది.

ఆ దృశ్యాలనే చూస్తూ వుండిన ఇందీవరుడు ఆశ్చర్యపోయాడు. ఆశ్చర్యం అంతమయిన వెంటనే ఆవేశం చోటు చేసుకుంది అతడి ముఖంలో.

"దీర్ఘదర్శీ! ఏమిటీ అవాంతరం? ధర్మపాదుడిని చూపలేకపోతున్నావా? ఇంతేనా నీ శక్తి సామర్థ్యాలు?" కటువుగా వుంది అతడి కంఠం. ఒక క్షణం తరువాత ఆ విగ్రహం పెదవులు విచ్చుకున్నాయి.

"నాయకా! నన్ను మన్నించండి నా శక్తికి మించిపోయిందా విషయం. నేను ఎంత ప్రయత్నించినప్పటికీ నా దృష్టికి అందడంలేదు ధర్మపాదుడుండే ప్రదేశము." వినవచ్చాయి మాటలు.

ఒక్క క్షణం తరువాత ఆ స్ఫటిక శిలామందిరంలోంచి బయలుదేరాడు ఇందీవరుడు, ద్వారంవద్ద భీకరాకారులయిన ఇరువురు రాక్షస భటులు వెడల్పుగా వుండే ఆయుధాలను ధరించి కాపలా కాస్తూ వున్నారు.

"జంభీరా! బలభీరా! జాగ్రత్తగా వినండి. ఈ ప్రదేశాన్ని తెలుసుకోవడానికి ధర్మపాదుడు, గంధర్వ చక్ర-

వర్తితోబాటు పాతాళ నాగరాజు మొదలయిన వారు ప్రయత్నిస్తున్నారు. ఈ క్షణంనుండి నేను వచ్చేంతవరకు ఈ ప్రదేశము ఒక పెద్ద అగ్ని గుండంలా ఎలాంటి వారికయినా గోచరిస్తుంది. మీరు మాత్రం కడు జాగ్రత్తగా కావలి వుండవలసి ఉంటుంది" అంటూ ఎంతో గంభీరంగా పలికిన ఇందీవరుడు అదృశ్యుడయాడు.

ప్రస్తుతం అతడి ప్రయాణము పాతాళ రాక్షసలోకము. ఏ విధముగానయినా నవమోహినిని బంధించి తెచ్చి తన స్థానమయిన జ్వాలా ద్వీపంలో బంధించాలి. అప్పటికిగాని తన ఆశయాలు నెరవేరేందుకు అవసరమయిన పరిస్థితులు ఏర్పడవు. ఆలోచిస్తూ ఆ చోటులోంచి అదృశ్యుడయిన ఇందీవరుడు పాతాళ రాక్షసలోకం బయలుదేరాడు.

కొన్ని క్షణాల తరువాత అదృశ్యుడిగా వుండి పాతాళ రాక్షసలోకము చేరుకున్నాడు ఇందీవరుడు.

అతడు ఏ విషయమూ పట్టించుకోకుండా నవమోహిని మందిరములోకి ప్రవేశించే సమయానికి నవమోహిని తన అంగరక్షకుడూ మహాశక్తివంతుడూ అయిన ద్విశుంభుడితో సంప్రదిస్తూ వుంది.

"ద్విశుంభా! యింతవరకు నాన్నగారి జాడ తెలుసుకోలేకపోయాము. ఆయనకేదయినా ఆపద ఏర్పడి ఉంటుందా అనే సందేహం నన్ను కలవరపరుస్తోంది."

"రాకుమారీ! మీరు అలాంటి సందేహమేదీ ఉంచుకోకండి. మీ తండ్రిగారు మహా తపశ్శక్తి సంపన్నులు. ఒక సమయమేదయినా ఆపద అతనికి ఏర్పడినప్పటికీ ఆ ఆపద లోంచి తనంతట తనే బయటపడగలరు. మీరు ఎలాంటి



చింత వుంచుకోకండి." ద్విశుంభుడి మాటలు పూర్తిగాక మునుపే భయంకర వికటాట్టహాసము ఆ మందిరములో ప్రతిధ్వనించింది.

నవమోహినితోబాటు ద్విశుంభుడుకూడా వులిక్కిపడ్డారు. ఉలిక్కిపడ్డ వెంటనే వారిరువురి నేత్రాలు అరుణ కాంతిలోకి మారిపోయాయి. అప్రయత్నంగా నవమోహిని కుడిచేయి తన శిరోభూషణమయిన దివ్యమణిని తాకింది.

మరు ఘడియలో అత్యంత ప్రకాశవంతమయిన కాంతి పుంజాలు వెలువడ్డాయి. అవి వలయాలుగా నవమోహిని ద్విశుంభులను చుట్టుకున్నాయి.

"రేయ్ మాయావీ! నువ్వు ఎవరో తెలీడంలేదు. నిన్ను తల్చిన క్షణంలోనే బూడిదగా మార్చగలదీ నవమోహిని. ఎంత సాహసం లేకపోతే నువ్వీ మందిరంలోకి ప్రవేశించ గలవు. సాహసముంటే కళ్ళెదుట నిలబడు." సింహ గర్జన చేసింది నవమోహిని.

"నవమోహినీ! మిడిసిపడకు. నీ తండ్రి శాపగ్రస్తుడై భూలోకంలో ఉజ్జయినీ అడవుల్లో పడరాని బాధలుపడుతూ వుంటే ఏమీ చేయలేని నువ్వా నన్ను బూడిదగా మార్చేది ...యిప్పుడే నిన్ను ఏం చేస్తానో చూడు" అంటూ గంభీరంగా ధ్వనించింది అదృశ్యరూపుడయిన ఇందీవరుడి కంఠం.

కళ్ళు మిరుమిట్లు గొలిపేలా నిలువెత్తు అగ్నిజ్వాల ఆ మందిరంలో ప్రత్యక్షమైంది. అతి వేగంగా వచ్చి వలయాకారంలో పరిభ్రమిస్తున్న కాంతి కిరణాలను దాటబోయింది.

కానీ సాధ్యంగాకపోవడంతో అదృశ్యమయింది ఆ అగ్ని జ్వాల.

"ఇందీవరా! నవమోహిని శిరోభూషణం ఆ పార్వతీదేవి వరప్రసాదితం ఆ శక్తిని దాటి వెళ్ళేందుకు మాకు అను మతి లేదు ఎవరో అతడి చెవుల్లో గుసగుసలాడారు

"నవమోహినీ! నీ అహంభావానికి కారణం ఏమిటో నేను గ్రహించాను. నీ శిరోభూషణంవలన నువ్వీవిధంగా ప్రవర్తించావు కారణం....నిన్ను బలవంతంగానయినా వివాహం చేసుకోలేకపోతే మాదు నేనెవరయిందీ కూడా తెలుసుకోవడం నీకు సామర్థ్యం చాలదు." అంటూ ఆ గది లోంచి వెళ్ళిపోయాడతడు. రెండు క్షణాల తర్వాత ఆ కాంతిపుంజాలు అదృశ్యమయ్యాయి ఇక అక్కడ ఒక్క క్షణమయినా వుండకుండా బయలుదేరారు. నవమోహినీ, ద్వీకుంభులు. వారు అనేక మందిరాలదాటి చివరకు పెద్ద భవనంలోకి అడుగుపెట్టారు. ఆ భవనం ద్వారాలు అంత వరకు బంధింపబడివున్నాయి. కానీ నవమోహిని ద్వి కుంభులు ఆ ద్వారాన్ని సమీపించగానే వాటంతటవే తెరచు కున్నాయి.

లోపల భీకరాకారుడయిన ఒకతను కూర్చునే గాఢ నిద్రలో వున్నాడు.

"తాతగారూ! వరభేతాళుల వారికి మీ మునవరాలు నవ మోహిని వినయాంజలి సమర్పిస్తోంది. ఇప్పటికి కొన్ని వందల సంవత్సరాలుగా నిద్రపోతున్న మిమ్మల్ని విధిలేని పరిస్థితుల్లో నిద్ర లేపవలసివచ్చింది. మన్నించి నిద్ర లేవండి" అంటూ వేనోళ్ళ ప్రార్థించింది నవమోహిని



శిలావిగ్రహంహలా నిద్రలో మునిగిపోయివున్న పాతాళవర భేతాళుడు తన పెద్ద కళ్ళను ఒక్కసారిగా కదలించాడు.

అతడి శరీరంలోంచి వేడి సెగలు వెలువడ్డాయి.

"ఎవరు నన్ను నిద్ర లేపింది? ఎవరికుందా సాహసం!" హూంకరించాడు అతడు. అతడి మాటలకు కొత్త వెనుకంజ వేసిన నవమోహిని తాను ఎవరో ఎందువల్ల నిద్ర లేపిందో వివరంగా చెప్పింది.

అంతా విన్న భేతాళుడు ఆవేశంతో లేచి నిలుచున్నాడు.

"అమ్మా నవమోహినీ! నన్ను జయించినవారికి తప్ప అన్యులకు నేను లొంగను. ఆ నియమం నాకుందే విషయం నీకూ తెలుసు అయినా నామీద నమ్మకంతోను వరభేతాళ మందిరంలోకి వచ్చినందుకు ఒక్క సాయం చేయగలను" అంటూ ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాడతను.

"నవమోహినీ! నీ తండ్రి శాపవశాత్తూ భూలోకములో ఉండే మాట యదార్థమే. అతడికి శాపవిముక్తి ఒక మానవ వీరుడు....అందులో సూక్ష్మదైవాంశ సంభూతుడి ద్వారా జరగ గలదు. ప్రస్తుతం నువ్వు అతడిని కలుసుకుంటే తప్ప మరో గత్యంతరము లేదు యిక వెళ్ళిరండి" అంటూ తిరిగి ఉపక్రమించాడు నిద్రపోవడానికి అన్నట్లుగా

"భేతాళా! నీ భక్తి విశ్వాసాలు నన్ను సంతోష పరుస్తు న్నాయి." అంటూ వినిపించింది విక్రమార్క మహారాజుగారి కంఠం.

"చిత్తం ప్రభూ మీ వంశంలోని ఎనిమిదవతరం వాడయిన విజయసింహుడు మీవలే చాలా పరాక్రమవంతుడు

మహా సాహసి కూడా, అతడికే సాయపడుతున్నాను." నెమ్మదిగా చెప్పాడు భేతాళుడు.

వెంటనే నిద్రలోకి జారిపోయాడు భేతాళుడు.

ఆ భవనంలోంచి బయటనడిన వనమోహిని ద్విభుంభుడితో కలిపి తన ఇష్టదేవత అయిన పార్వతీదేవి మందిరంలోకి అడుగు పెట్టింది.

• • •

"మిత్రమా ధర్మపాదా! ఉజ్జయినీ పభువుల శ్రేయోభిలాషీ మీ పూర్వీకుడూ అయిన ఆ వరభేతాళుడి ప్రసన్నం లభ్యమయినది. వర భేతాళ శక్తి కలిగిన దివ్యాయుధాన్ని పొందగలిగాడు విజయుడు." ఆ చీకటి గుహలోకి ప్రవేశించిన వెంటనే గంభీరముగా పలికాడు ఆనందవర్మ.

అప్పటివరకు చీకటితో నిండి ఉన్న ఆ గృహాంతర్భాగం ఒక్కసారిగా వెలుగులతో నిండిపోయింది. గంభీరవదనుడయిన సాధారణ మానవుడిలా ప్రత్యక్షమయాడు ధర్మపాదుడు.

"ఆనందవర్మా సంతోషము....ఇక తదుపరి కర్తవ్యము ఆలోచించు...." అంటూ అప్పటికప్పుడు తన కొరకు సృష్టించుకున్న ఉన్నతాసనం మీద ఆసీనుడయాడు ధర్మపాదుడు.

ధర్మపాదుడికి ఎదురుగా ప్రత్యక్షమయిన మరో రెండు ఆసనాల్లో ఆనందవర్మ, విజయసింహాలు ఆసీనులయారు. ఆనందవర్మ కుమారుడూ, యువరాజూ మిత్రుడూ అయిన కీర్తివర్మ నిబ్బుని ఉండి పోయాడు.



"మిత్రమా! తదుపరి కర్తవ్యము ఏమిటో నీవు నిర్ణయించ వలసిందే తప్ప మాకే విషయమూ తెలీదు!"

రెండు క్షణాలు మౌనం వహించాడు ధర్మపాదుడు.

"నాయనా విజయా! నే చెప్పేది జాగ్రత్తగా విను. నవ నిధులకు సంబంధించిన వివరాలు ఈ గ్రంథములో పొందుపరచబడి ఉన్నాయి. నాగలోకము పాతాళ, రాక్షస లోకము, భూలోక లలో మూడు కాళీమాత విగ్రహాలు మూడు ఆలయాల్లో ఉన్నాయి. ఆ ఆలయాల్లోకి ఒంటరిగా ప్రవేశించి అక్కడ మూల విగ్రహము ఎదుట వున్న బలి పీఠాన్ని ప్రతి ఆలయములోనూ బద్దలు చేయవలసి ఉంటుంది. అలా చేయగలిగినప్పుడు తప్పకుండా మూడు ప్రదేశాల్లోనూ మూడు రజిత ఫలకాలు లభించగలవు ఆ మూడింటినీ కలప గలిగితే నవ నిధులు లభ్యమయ్యే మార్గం తెలియగలదు." అంటూ గంభీరముగా పలికాడు ధర్మపాదుడు.

ఇంతలో ఆ గృహాంతర్భాగంలో ప్రత్యక్షమయింది పద్మగంధి. వడలిపోయిన ఆమె వదనంలో ఎలాంటి కళా కాంతులు అగుపించడము లేదు.

"రామ్మా! పద్మగంధీ రా....నువ్వు వస్తావని నాకు తెలుసు. చాలా శ్రమపడి భూలోకము వచ్చావు. నువ్వి లాంటి ప్రయత్నాల్లో దిగావని తెలుస్తే ఆ ఇందీవరుడు మౌనంగా వుంటాడని అనుకోనవసరము లేదు."

"మహాత్మా! నన్ను చూడగానే సర్వము తెలిసిన వారిలా మాట్లాడిన మీరే ఆ ధర్మపాదులవారయి వుంటారు. కాత్యాయనీ దేవి ఆజ్ఞానుసారం ప్రస్తుతము నేను మీ వద్దకు

రావడం జరిగింది. నా కర్తవ్యం ఏమిటో తెలియచేయండి." అంటూ ముకుళిత హస్తములతో ప్రార్థించింది పద్మగంధి.

ఇందులో ఎవరి కర్తవ్యమయిన ఒక్కటే తల్లీ....! ఆ ఇందీవరుడు సర్వ నాశనంగావడం తప్ప గత్యంతరం ఏదీ లేదు మనకు. అంతేగాదు, ఆ దుర్మార్గుడిని అంతం చేయుగల సాహసవంతుడు ప్రస్తుతం మనవద్దనే వున్నాడు. కానీ అతడు స్వయం శక్తితో అన్నీ సాధించవలసి వుంటుంది. ఇందులో ఎవరూ ఏమీ సాయపడటానికి అవకాశం లేదు. అతడే ఉజ్జయినీ సర్వాధికారి అయిన విజయసింహుడు. కానీ ప్రస్తుతం రాజ్యం కోల్పోయి అడవుల్లో ప్రచ్ఛన్నంగా వుంటున్నాడు." అంటూ విజయుడిని పరిచయం చేసాడు ధర్మపాదుడు. మెరుపు తీగలా అగుపిస్తున్న ఆ దివ్య కాంతను చూడగానే విజయునిలో వ్యతహాగావలపు తలెత్తింది కానీ కర్తవ్య నిర్వహణలో ఆవేశాలకు అనురాగాలకు చోటు వుండకూడదని నిర్లిప్తతతో వుండిపోయాడు.

"మహావీరులకు గంధర్వ రాకుమారి పద్మగంధి ప్రణామాలా చరిస్తోంది" అంటూ ఎంతో వినయంగా మనస్ఫూర్తిగా అంజలి సమర్పించుంది ఆ లేజవ్వని పద్మగంధి బంగారు కాంతు లీనుతున్న ఆమె శరీరాన్ని చూడలేక పోతున్నాడు విజయసింహుడు

"ఆనందవర్మా....! ఆ దుర్మార్గు బంధు ప్రీతి అయినా చూపకుండా గంధర్వ రాజదంపతులకు అనేక బాధలను కల్గిస్తున్నాడు. ప్రస్తుతం మీరు చేయవలసింది ఒకటే! నువ్వు మాత్రం మారు వేషంలో పద్మగంధిని వెంటబెట్టుకుని ఆ కాపాలకుడు చేయబోతున్న దేమిటో తెల్సుకోవాలి.



విజయుడు కీర్తివర్మతో కలిసి తన తల్లిదండ్రులను రక్షించి యిక్కడికి తీసుకు రావాలి, ఆ నీచుడు రక్తదంతుడు ఉజ్జయినీ ప్రభువును అతడి పట్టమహిషిని ఈ రోజుకు రెండవరోజు వేకువన్నే వురిదీసే ఆలోచనలో వున్నాడు. త్వరపడకపోతే లాభంలేదు...." కళ్ళు మూసుకున్న ధర్మపాదుడు ఎంతో గంభీరంగా తెలియపరిచాడు.

"విన్నావుకదా విజయా! కీర్తివర్మతో కలిసి వెంటనే బయలుదేరు. మీ రహస్యాలు ఏవీ బయట పడనివ్వకండి జాగ్రత్త."

"చిత్తం గురుదేవా! మీ అనుజ్ఞ అయితే ఆ రక్త దంతుడిని అలాగే నా భేతాళ శక్తికి బలిపెట్టి వస్తాను...." వీరావేశంతో పలికాడు విజయుడు ఆ మాటలు వినగానే అతడి వైపు ముగ్ధమనోహరంగా చూపింది పద్మగంధి. ఏవో తీయటి తలపులు ఆమె అంతరంగంలో చోటు చేసుకోవడం మొదలు పెట్టాయి.

"నాయనా విజయా! ఒక్క విషయం మరచిపోతున్నావు. రక్తదంతుడు నువ్వు భావించినంత అల్పుడుగాడు. వాడి అంత్య కాలం సమీపించందే నువ్వు ఏమీ చేయలేవు. ప్రస్తుతానికి నీ తల్లి దండ్రులను రక్షించి తీసుకురా" అంటూ ఆజ్ఞాపించాడు ధర్మపాదుడు.

మరు ఘడియలో విజయుడు కీర్తివర్మతో కలిసి ఉజ్జయినీ వైపు బయలుదేరాడు. అతని మనో నేత్రం ఎదుట అంబాలి

సుందరి అయిన పద్మగంధి వడే వడే మెదలసాగింది. మిత్రుడి వదనంలో కదలాడుతున్న భావాలను పసిగట్టిన కీర్తి వర్మ తనలో తనే నవ్వుకుంటూ అతడిని అనుసరించాడు.

"అమ్మా పద్మగంధీ! నీ వద్ద వుండే దేవీ వరప్రసాదిత మయిన ఆ దివ్యహారం వుంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ మీ యిరువురి వునికి ఆ కాపాలికుడికి తెలియనీయకండి! వాడు సర్వ సిద్ధులూ పొందే ప్రయత్నంలో చండీయాగం చేయ దానికి సంకల్పించాడు. ఆకార్యం సానుకూలంగాకుండా చూసి రండి!" అంటూ పద్మగంధి, ఆనందవర్మలకు తెలియ చేసాడు ధర్మపాలుడు.

వెంటనే వారందరూ ఆ ప్రదేశంలోంచి బయలుదేరారు.

తిరిగి గుహ ద్వారాలు మూసుకుపోయాయి. పూర్వపు రీతిలో గుహ లోపల చీకటి అవహించుకుంది.

* * *

ఉజ్జయినీ రాజ నగరంలోకి ప్రవేశించారు విజయసింహుడు, కీర్తివర్మ. అప్పటికి సమయం సాయంకాలం కావస్తూంది.

"మిత్రమా! ధర్మశాలలో బస చేసింతరువాత నగరం అంతా చూడటం మంచిది" తన అభిప్రాయాన్ని తెలియ పరిచాడు కీర్తివర్మ.

మిత్రుడి సలహాను దేన్నీ కాదనడు విజయుడు వెంటనే యిరువురూ యితరులనడిగి ధర్మశాల వుండే ప్రదేశం తెలుసుకుని అటు వైపు కదిలారు.



ఇరవయి క్షణాల తరువాత ధర్మశాలను సమీపించిన ఆ యిరువురూ అక్కడ ఏదో గొడవ జరుగుతూ వుండటంతో తాము వచ్చిన పని విస్మరించి అటు వైపు నడిచారు ధర్మశాల ప్రక్కనే వుంది పూర్వపు సైన్యాధిపతి భవనం. ప్రస్తుతం గొడవ జరుగుతూ వున్నది ఆ భవనం ముందు భాగంలోనే

అశ్వారూఢులయినా ఆరుగురు ఉజ్జయినీ రాజభటులు మరో ఉన్నత సైనికాధికారితో కలసి ఆ భవనం ముందు నిల్చుని వున్నారు.

యౌవ్వన ప్రాయంలో అడుగిడుతున్న ఒక యువతి మరో వృద్ధుడు ఒక నడి వయస్సు స్త్రీ అక్కడ నిల్చుని వున్నారు.

"అయ్యా! ఎవరు వారందరూ? ఏమిటి గొడవ?" కీర్తి వర్మ, విజయుడు ఒకేసారి విచారణ మొదలు పెట్టారు.

"ఏం చెప్పమంటారు బాబూ! ప్రస్తుతం ఉజ్జయినీని పాలిస్తున్న సర్వ సేనాధిపతి ఆ దుర్మార్గుడు వెనకటి సేనాధిపతి కుటుంబాన్ని బాధలు పెడ్తున్నాడు ఆ పుణ్యాత్ముడు ఏమయ్యాడో? ఎక్కడున్నాడో? ఎవరికీ తెలీదు.

ప్రభువులయిన విక్రమసింహుల వారికోసం ప్రాణా లర్పించే వ్యక్తి అతను" అంటూ అతడు యింకో వైపు వెళ్ళాడు.

విషయం తనకు సంబంధించింది గావడంతో ముందు వెనుకలు ఆలోచించకుండా ముందుకు కదిలాడు విజయుడు.

"పరాక్రమ కేతూ! యిప్పటికయినా మించిపోయిందిలేదు
ఈ దుర్జయుడితో నీ మనవరాలయిన కల్పవల్లి వివాహ
జరిపించు మీ కుటుంబానికి ఎలాంటి లోటూ లేకుండా నేన
చూడగలను. లేదా నీ కుమారుడి గతి మీకూ తప్పదు త
అశ్వాన్ని చిందులు వేయిస్తూ తన మీసాలను మెలికలేస్తూ
యవ్వనంలో వున్న కల్పవల్లి వైపు వోర చూపులు చూస్తూ
కటువుగా హెచ్చరించాడు ప్రస్తుత సేనాని అయి
దుర్జయుడు.

"ఛీ దుర్మార్గుడే! నీవంటి నీచుడిని స్త్రీ అనేది ఎవ
కూడా వివాహం చేసుకోదు. నేను మహావీరుడయిన ప
క్రమ కేతు మనవరాలని వీర విక్రముడయిన ధీర కే
కుమార్తెను. ఆయుధం చేతబట్టడానికే భయపడే నీవం
పిరికి పందను ఎవరు ప్రేమించగలరు? మానవత్వం అనే
శూన్యమయిన పశువ్వి నువ్వు. నీతో వివాహం ఏమిటి
ముందీ చోటులోంచి వెళ్ళక పోతే మీ అందరి శిరస్సుల
బంతుల్లా గాల్లోకి ఎగిరి పోగలవు!" అంటూ కా
దూరంలో అశ్వం మీదుండిన సైనికుడి ఒరలోంచి ని
కరవాలాన్ని వెలుపలికి లాగి మహంకాళిలా గర్జించి

తొట్రుపడ్డాడు. దుర్జయుడు. "రేయ్! ఈ రాక్షసి
వెంటనే బంధించండి. కాళ్ళూ చేతులూ కట్టి నా మందిర
చేర్చండి." తన వెంట ఉండే సైనికులకు ఆజ్ఞాపించా
అతడు.



మరు ఘడియలో సైనికులు ముందుకు దూకబోయారు.

"ఆ....గం....డి!" గుహలోంచి యిరువురి యువకుల కంఠాలు ఏక కాలంలో సింహ గర్జనలా వినరావడంతో సైనికులు అదిరిపడి ఎక్కడివారక్కడ ఆగిపోయారు.

"నీచుడా! ఈ రాజ్యానికి సేనాధిపతివయి వుండి నీ వీరత్వాన్ని ఒక సాధారణమయిన అబల మీద ప్రదర్శించడానికి సిగ్గుగా లేదు వీరుడవయితే మాతో పోరాడు....!" అంటూ ఏకకాలంలో విజయుడూ, కీర్తివర్మా తమ ఆయుధాలు వెలుపలికి తీసారు.

ఇంతలో భయంకర వికటాట్టహాసం ఒకటి వినవచ్చింది అక్కడున్న వారి కందరికీ. మరు ఘడియలో కల్పవల్లి, ఆమె తల్లి, తాతలతో పాటు విజయుడు, కీర్తివర్మలు సయితం అదృశ్యులయారు.

భ్రమాన్పడిపోయిన అక్కడి వారందరూ పరుగులు ప్రారంభించారు.

o o o

"నేనెవరయిందీ మీకీ పరిస్థితుల్లో చెప్పినప్పటికీ ప్రయోజనం లేదు. విజయసింహా....! నీ వివరాలు నాకు బాగా తెలుసు. వీరిని తీసుకుని మీ గురుదేవుల వద్ద చేర్చు. అటు తర్వాత మిగిలిన ప్రయత్నాలు ప్రారంభించు. నీ తల్లిదండ్రులను మీ సేనాధిపతినీ నేను చేర్చగలనీ ప్రాంతంలోకి మీ స్థావరం తెల్పుకోవడం నా కసాధ్యమయిన విషయం.

నేను మీ శ్రేయోభిలాషినేగాని మీకపకారం చేసేటంతటి సాహసిని గాను" అంటూ తనను తీసుకు వచ్చిన అదృశ్య శక్తి గంభీర వచనాలు పలకడంతో నిరుత్తరుడయ్యాడు విజయసింహుడు.

అప్పటి వరకు జరుగుతున్న సంఘటనలను తదేకంగా గమనిస్తూ వుండిపోయిన పరాక్రమకేతు ముందుకు కదిలాడు.

"నాయనా! ఎవరున్నావ్? ఇదంతా ఏమిటి?" అనునయంగా అడిగాడు. అతడు కీర్తివర్మనే తదేకంగా పరికించి చూస్తున్న కల్పవల్లి కొంత సమయం తర్వాత తన చూపుల్ని తాతగారి వేపు త్రిప్పింది.

"వృద్ధ సేనానీ! నేను విజయసింహుడను. ఉజ్జయినీ ప్రభువయిన విక్రమసింహుడు నా తండ్రి. ప్రస్తుతం నా తల్లి దండ్రులతో పాటు మీ కుమారుడు సయితం ఆ కిరాతకుడయిన రక్తదంతుని చేతుల్లో బందీకృతుడయి ఉన్నాడు. వారిని విడిపించే ప్రయత్నంలో మేమున్నంతలో ఈ దారుణం జరిగిపోయింది. కానీ మనల్ని యిక్కడికి తీసుకొచ్చిన శక్తి ఏదో నాకూ తెలీదం లేదుగానీ మన శ్రేయోభిలాషిలాగే ఉన్నది. ఇక పదండి మిమ్మల్ని మా గురుదేవులూ, ఉజ్జయినీ మహామాత్యులూ అయిన ఆనంద వర్మ వద్దకు తీసుకెళతాను. ఈ యువకుడు కీర్తివర్మ నా మిత్రుడేగాక ఆనందవర్మ కుమారుడు కూడా....!" అంటూ తమ విషయాలను తెలియపరచిన వెంటనే అందరూ కలసి



ఆ ప్రదేశంలోంచి కదిలారు ముందుకు. కొంతదూరం వెళ్ళిన తర్వాత విజయసింహుడు మనసులో ఏదో ధ్యానించాడు. వెంటనే అతడి ఎదుట ఉన్న బండరాయి ప్రక్కకు తొలిగి పోయి దారి ఏర్పడింది.

లోపలికి కదిలారు వారందరూ.

o o o

"ఓం—క్రీం—హ్రై"— జై చాముండీ—జై జగజ్జననీ—ఆవాహనా—ఆవాహనా!" అంటూ ఘోరమయిన చండీ యాగాన్ని ప్రారంభించాడు కాపాలకుడు. కొన్ని క్షుద్రశక్తులు అతడికి అవసరమయిన సంభారాలను సమకూరుస్తున్నాయి.

ఆ గుహాంతర్భాగంలో నిలువెత్తు చండీ విగ్రహం అత్యంత భయంకరంగా అగుపిస్తోంది. ఆ విగ్రహం ఎదుట పూజాపీఠం మీద పద్మాసనస్థుడయి వున్న కాపాలకుడు ఉగ్రంగా ఆ దేవీ ప్రతి రూపాన్ని పూజిస్తూ ప్రార్థిస్తున్నాడు. అతడి ప్రార్థనలతో ఆ కొండ గుహ అంతా ప్రతిధ్వనించి పోతూ ఉంది. అతడికి ఎడమభాగంలో కొద్ది దూరాన అతడి కుమార్తె జ్వాల అర్ధ నిమీలిత నేత్ర అయి ఆ చండీ విగ్రహం మీదనే దృష్టిని కేంద్రీకరించి తన అంతరంగంలో రకరకాల ఆవేదనల సమ్మిళితమయిన బాధలతో ధ్యాన నిమగ్నమయి ఉంది, చూపులకు అగుపించని కొన్ని కాపాలిక క్షుద్రశక్తులు ఆ మందిరంలో పైశాచికానందం అనుభవిస్తూ ఉన్నాయి.

తన ముందు వెలుగుతున్న హోమగుండంలో నిర్విరామంగా ధూపం వేస్తూ చండీవిగ్రహంకేసి తీక్షణమయిన చూపులతో ఆమె ప్రసన్నం కోసము విపరీతంగా శ్రమ పడుతున్నాడు కాపాలకుడు.

ధర్మపాదుడి ఆజ్ఞానుసారం బయలుదేరిన అనందవర్మ, పద్మగంధి యిరువురూ ఆ గుహ ముందుకు రాగానే కొన్ని కాపాలిక క్షుద్రశక్తులు అడ్డగించాయి. ఒక్కక్షణంపాటు మౌనంగా ఆ యిరువురూ వుండిపోయి వెనక్కి తగ్గారు. మరుఘడియలో పద్మగంధి తన కంఠాభరణం అయిన ఆ దివ్యహారాన్ని చేతిలోకి తీసుకుని తీక్షణంగా చూపింది ఆ క్షుద్రశక్తులవేపు వెనువెంటనే పద్మగంధి అనందవర్మలు అదృశ్యులయారు ఆ దివ్యహారంలోంచి వెలువలికి ప్రసరించిన కాంతిరేఖలు ఆ కాపాలిక శక్తులను భస్మీపటలం చేసాయి. అపుడా క్షుద్రశక్తులు వెలువరించిన ఆర్తనాదాలతో కాపాలకుడు తన ఏకాగ్రతను కోల్పోయాడు. అతడికంటే ముందుగా జ్వాల కళ్ళు తెరిచి చూసింది.

"అమ్మా జ్వాలా! మన దీక్షను ధ్వంసం చేయడానికి ఆ ధర్మపాదుడే ఏదో కుయుక్తిపన్ని వుంటాడు. పద వెలుపలికి" అంటూ తన మంత్రదండాన్ని చేతిలోకి తీసుకుని కదిలారు వెలుపలికి.

"మూర్ఖంగా ఈ కాపాలకుడిని ఎదిరించడానికి వచ్చిన ఆ శక్తి ఏదీ? రెండు క్షణాల్లో మీ అదృశ్యరూపం వదలి నా



ఎదుట ప్రత్యక్షంగాకపోతే నాలోని మారణశక్తుల సాయముతో భస్మరాశిగా మార్చగలను." పెద్దగా హూంకరించాడు కాపాలకుడు.

అయినా అనందవర్మ, పద్మగంధి ఎవరూ చలించనే లేదు

"రేయ్ కాపాలకా! దుర్మార్గుడవయిన నువ్వు ఏ కొద్దిపాటి క్షుద్రశక్తులనో పొంది యింతగా మిడిసిపాటు పడటం ధర్మంగాదు. నువ్వీ చండీ యాగాన్ని యికమీదట నిర్వర్తించకూడదు. నన్ను నువ్వు ఏమీ చేయలేవు" పద్మగంధి కంఠం గంభీరంగా వినవచ్చింది.

ఆ మాటలు వింటూనే కాపాలకుడు ప్రళయ రుద్రుడిలా మారిపోయి వెంటనే తన మంత్రదండాన్ని పైకెత్తాడు.

"జై చండీమాతా! కాలకేయా! వెంటనే ఈ అదృశ్యరూపాలను బహిర్గతం చేయ్." కఠినంగా ఆజ్ఞాపించాడు కాపాలకుడు.

క్షుద్రశక్తి స్వరూపుడయిన కాలకేయుడు వెంటనే భయంకర వికటాట్టహాసం వెలువరిస్తూ కదిలాడు ముందుకు నిలువెత్తు అగ్నిజ్వాల రూపంలో.

కొంతదూరం వెళ్ళింతరువాత చల్లగా చల్లారిపోయి అదృశ్యుడయాడు. ఆ దృశ్యం చూడగానే నిరుత్తరుడయిన కాపాలకుడు మరో క్షుద్ర శక్తిని పిలువడానికి దండాన్ని పైకెత్తాడు

"కాపాలకా! అనవసరంగా నువ్వు శ్రమపడకు. నువ్వు శ్రమపడే కొద్దీ నీకు అవమానం తప్ప మరేమీ మిగలదు" అంటూ పద్మగంధి ఆ ప్రదేశంలోంచి ఆనందవర్మతో కలిసి వెనుదిరిగింది

పట్టరాని ఆగ్రహంతో తన పూజా మందిరంలోకి నడిచాడతడు. చండీ విగ్రహం ముందుంచినవన్నీ నిరుపయోగమయి వున్నాయి. అగ్ని గుండం సయితం ఆర్పబడి ఉంది. ఆ మార్పులను చూడగానే ఒకవైపు తన అశక్తతను, మరోప్రక్క విపరీతమయిన పట్టుదల అతడిని బాధించడం మొదలుపెట్టాయి.

ఇక లాభం లేదు. తనకంటే శక్తివంతుడిని ఆశ్రయించకపోతే తన ఆశయాలు ఏవీ నెరవేరవనే అభిప్రాయంతో మంత్రదర్పణంలో అలాంటి వ్యక్తికోసం అన్వేషణ మొదలుపెట్టాడు కాపాలకుడు.

కొంత సమయం తరువాత ఆ మంత్ర దర్పణంలో అగ్నిజ్వాలతో నిండి వుండే ఇందీవరుడి నివాసం ప్రత్యక్షమయింది.

"శబ్దగ్రాహకా! ఆ ప్రాంతం ఎక్కడుంది? ఆ ప్రాంతములో వుండే మహానుభావుడెవరు?" తన మంత్ర దండముతో గాల్లో ముమ్మారు ప్రదక్షిణాలు గావించిన కాపాలకుడు అడిగాడు.

"నాయకా! అది ఇందీవరుడనే గొప్ప రాక్షస ప్రముఖు



డిది. అనేక మాంత్రిక శక్తులతో బాటు దివ్యశక్తులనూ రాక్షస శక్తులను కలిగిన గంధర్వ వీరుడతడు. శాపవశాత్తూ రాక్షసాకారంలో వున్నాడు." శబ్దగ్రాహక విగ్రహంలోంచి వెలువడ్డాయి ఆ మాటలు.

"అక్కడికి చేరే మార్గం?" అడిగాడు కాపాలకుడు.

"కాపాలకోత్తమా! ఈ చోటుకు మూడు యోజనాల దూరంలో వుంది శ్వేతసముద్రం. ఆ సముద్రానికి అవతల వుండే జ్వాలాద్వీపమే అతడి నివాసం. అక్కడికి అన్యులు ఎవరూ సామాన్యంగా ప్రవేశించలేరు. అతడి మిత్రులకు మాత్రమే ఆ శక్తి సామర్థ్యాలున్నాయి."

జ్వాలా! నువ్వు ఒంటరిగా యిక్కడే వుండు. నీకు ఎలాంటి ఆపదలూ ఎదురవకుండా నేను చూడగలను. అలా కాని పరిస్థితుల్లో నిన్ను రక్తదంతుడి రాజభవనంలో ఉంచగలను అతడి రక్షణలో. నేను వెళ్ళి ఆ ఇందీవరుడిని ఆశ్రయించి ఎలాగయినా మన కార్యం సానుకూలమయేలా చేసుకు రాగలను" అంటూ వివరంగా చెప్పాడు కాపాలకుడు. అతడి అంతరంగంలో ప్రజ్వరిల్లుతోంది అవమానాగ్ని.

"అలాగే నాన్నగారూ! మీ అభీష్టం ప్రకారం చేయండి" అంటూ శిరస్సు వాల్చిందామె. వెంటనే ఇరువురూ ఉజ్జయినికి బయలుదేరారు.

○ ○ ○

"ఎవరా ఇద్దరు యువకులూ? ఆ అదృశ్య శక్తి ఏమిటి" కంగారుగా అడిగాడు రక్తదంతుడు

అతడి మందిరంలో కొంతమంది మధ్య తలవంచుకొని నిల్చుని వున్నాడు సేనాధిపతి. ధర్మశాల సమీపంలో జరిగిన విషయం తెలిసినప్పటినుండి అతడు విపరీతంగా కంగారు పడుతున్నాడు. ఏ విధంగా ఈ రహస్యాలను తెల్సుకోవడమో అతడికి ఎంత ఆలోచించినా అవగాహన కావడంలేదు

"క్షమించండి ప్రభూ! ఆ యువకులు ఎవరయిందీ తెలీడం లేదుగానీ వారిలో ఒక యువకుడి ముఖంలో మాత్రం విక్రమసింహులవారి పోలికలు స్పష్టంగా అగుపిస్తున్నాయి. ఎందుకో ఆ యువకుడిమీద మాత్రం నాకు ప్రత్యేకంగా అనుమానం వుంది ప్రభూ? వినయంగా పలికాడు సేనాధిపతి

ఇంతలో వగర్పులతో ఆ మందిరంలోకి ప్రవేశించాడు పాతాళచెరసాలాధిపతి అతడి శరీరమంతా విపరీతమయిన భయంవలన కంపించిపోతోంది.

"ఏమయింది?" ఆత్రుతను వ్యక్తపరుస్తూ ప్రశ్నించాడు రక్తదంతుడు.

"ఏమని చెప్పమంటారు ప్రభూ! చాలా దారుణం జరిగిపోయింది. ముఖ్యంగా ఉజ్జయనీ రాజుగారైన విక్రమసింహుల వారిని సేనాధిపతిని మహారాణిని ఏదో అపూర్వమయిన వికృతాకారంలో వుండే శక్తి ఒకటి కారాగార గృహంవద్ద ప్రత్యక్షమై అదృశ్యం చేసుకుపోయింది" పిడుగులాంటి వార్త చెప్పాడు అతడు.



ఆ వార్త వినగానే అదిరిపడ్డాడు రక్తదంతుడు.

"సేనాధిపతి! వెంటనే మా గురువులయిన మాంత్రిక ప్రముఖులయిన ప్రచండులవారిని పిలిపించండి. వారి శిష్యులయిన మా రెండవగురువగు కాపాలకుల వారిని సయితం రావించండి. ఇకమీదట ఈ విషయాలను తేలికగా వదలడానికి లేదు" అంటూ విపరీతమయిన కంగారుగా చెప్పాడు రక్తదంతుడు.

ఉజ్జయినీ నగరం చివరలో ఉండే కాళీ ఆలయంలో ఎప్పుడూ ధ్యానసమాధిలో ఉంటాడు మహామాంత్రికుడయిన ప్రచండుడు. ఎన్నో క్షుద్రశక్తులతోబాటు విపరీతమయిన దివ్యశక్తులను సయితం కలిగిన ప్రచండుడి సాయంతోనే రక్తదంతుడు ఉజ్జయినీని పరిపాలించకలుగుతున్నాడు.

ఇంతలో కాపాలకుడు తన కుమార్తె జ్వాలతోసహా ఆ సభామందిరంలోకి ప్రవేశించాడు.

"కపాలకోత్తమా! ఒక్కరోజులోనే ఎన్నో విచిత్రాలు జరుగుతున్నాయి. వీటిని ఎల నివారించడమో అవగాహన గానడంలేదు."

"రక్తదంతా! ఆ వివరాలూ మాకూ కొంతవరకు తెల్సు. వెంటనే నా గురుదేవులయిన ప్రచండులవారు రంగప్రవేశం చేయక తప్పదు. పదండి మనమే అతనివద్దకు వెళ్ళడం శ్రేయస్కరం" అంటూ ఆ ప్రదేశంలోంచి కదిలాడు అతడు.

కాళికాలయంవద్దకు వారు చేరుకునేసరికి రాత్రి మొదటి యామం మొదలయి ఉంది. ఆలయద్వారాలు మూసుకుని ఉండడంతో అందరూ వెలుపలే ఆగిపోయారు.

కాపాలకుడు, రక్తదంతుడు ప్రార్థించసాగారు ప్రచండు డిని. కొద్ది క్షణాల తర్వాత వాటంతటవే ఆలయద్వారాలు తెరుచుకోనేపోయి.

కాళీ విగ్రహం ఎదుట అప్పటివరకు కూర్చుని ఉండిన ప్రచండుడు గంభీరవదనుడై లేచి నిలుచున్నాడు.

"నమో గురుదేవా నమో! మీరే ప్రస్తుత పరిస్థితుల్లో సాయం చేయాలి. మా పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది" అంటూ ముకుళిత హస్తులై అతడిని ప్రార్థించారు ఆ యిరువురూ.

ఒక్క క్షణం తర్వాత ప్రచండుడు కళ్ళు మూసుకున్నాడు. అందరూ అతనివంకనే చూడటం మొదలుపెట్టారు. కళ్ళు తెరిచిన వెంటనే గంభీరవదనంతో రక్తదంతుడిని కాపాలకు డిని ప్రత్యేకంగా చూసాడు అతడు.

"రక్తదంతా! నీ భయానికి కారణం అర్థమయింది విక్రమసింహుడిని అతని భార్య రక్షించినది ద్విశుంభుడనే పిశాచ రాక్షసమాయావి. అతడు ధర్మపాదుడి కుమార్తె అయిన నవమోహినికి నమ్మినబంటు ఈ పరిస్థితుల్లో కాపాలకుడు జ్వాలాద్వీపంలో ఉండే ఇందీవరుడిని ప్రార్థ యించడంతప్ప మరో మార్గంలేదు. అక్కడికి చేరేందుకు



అవసరమైన దివ్యగమనాన్ని అతనికి నేను ప్రసాదిస్తాను" ఇందీవరుడు తప్ప ఎవరూ ఈ పరిస్థితుల్లో మీకు సాయం చేయలేరు" అంటూ తన శక్తుల్లోంచి దివ్యగమనాన్ని కాపాలకుడికి దానంచేసి తిరిగి ధ్యాన నిమగ్నుడయ్యాడు ప్రచండుడు.

*   *   *

"ప్రభూ!" విపరీతమయిన ఆందోళనతో కూడిన ఆనందోత్సాహంతో ఎదురయిన విక్రమసింహుడిని పలుక రించాడు ఆనందవర్మ.

అది ధర్మపాదుడి రహస్య మందిరమయిన గుహాంత ర్భాగం

ఒక ప్రక్కగా ఆసనంవంటి పీఠంమీద ఆసీనురాలయిన పద్మగంధి దేవి ధ్యానంలో నిమగ్నమయి వుంది.

గుహాంతర్భాగంలోకి ప్రవేశించిన విక్రమసింహుడు తన దేవేరితోను, సేనాధిపతితోను కదిలాడు ముందుకు.

"ఆనందవర్మా ఎలా వున్నావు యింతకూ మన చిరంజీవి సుఖమేగదా?" పలుకరించాడు అతడు.

ఆ మందిరంలోనే ఒక వైపు వృద్ధ సేనాధిపతి అతడి కోడలు మనుమరాలు వున్నారు. ఇంకో ప్రక్క విజయ సింహుడు కీర్తివర్మ నిల్చుని వున్నారు.

ఏక సమయంలో తన ఆత్మీయులనందరినీ పరికించడంతో

ఆనందంతో పొంగిపోయాడు ఉజ్జయినీ ప్రభువయిన విక్రమసింహుడు.

తన మాతాపితృలను కల్సుకోవడంతో ఎంతో సంతోషానికి లోనయాడు విజయసింహుడు.

"మిత్రమా ఆనందవర్మా! మమ్మల్ని యిక్కడకు తెచ్చిన అదృశ్య శక్తి ఎవరో తెలీడం లేదు. ఈ దివ్యకాంత ఎవరు?" పద్మగంధిని చూస్తూ ప్రశ్నించాడు మహారాజా.

"ఆమె గంధర్వ రాకుమారి పద్మగంధీదేవి. తన తల్లిదండ్రులను ఒక కిరాతకుడి బారినుండి కాపాడటంకోసం మన మిత్రుడయిన ధర్మపాదుడి వద్దకు రావడం జరిగింది..." ఆనందవర్మ మాటలు ముగియక ముందే ఆ మందిరాంతర్భాగంలో ప్రత్యక్షమయాడు ధర్మపాదుడు.

"అందరూ ఒకచోట చేరాము. మీ అందరి సందేహాలూ నేను తీర్చగలను. అలా ఆసీనులుకండి" అంటూ అప్పటికప్పుడు ఉచితాసనాలను సృష్టించాడు ఆ మందిరంలో.

"విక్రమసింహా! ఇందీవరుడనే కిరాతకుడి ద్వారా చాలా మంది రకరకాల బాధల ననుభవిస్తున్నారు. అతడికి తోడు ప్రచండుడు. కాపాలకుడు జత కలిసారు, నేను నీకు అందచేసిన గ్రంధాలలోని సమాచారం ప్రకారం సవసిద్ధులను నీ కుమారుడు పొందగలిగితే ఆ లోకమాత ఆశీర్వాదబలంతో నేను శాపవిముక్తి పొందగలను. ఈ దుండగులందరినీ అంతం చేయడానికి అవకాశం ఉంటుంది."



గంభీరంగా ధ్వనించింది ధర్మపాదుడి కంఠం

"నాయనా విజయసింహా! నీకు తోడుగా గంధర్వ రాకుమారి ఉంటుంది వెంటనే బయలుదేరు ముందు నాగలోకం చేరుకోండి నాగలోకంలోని వీరులను మెప్పించాలి. నాగలోక యువరాణి నాగినీదేవి చాలా శక్తి సామర్ధ్యాలు కలది. ఆమె ఆ కాళీ ఆలయం వద్ద తన దివ్యశక్తులను కావలి ఉంచింది. అక్కడి కార్యం సానుకూలం అయిన వెంటనే నా రాజ్యం వెళ్ళండి నా కుమార్తె నవమోహిని మీకన్ని విధాలా సాయం చేయగలదు. ప్రస్తుతం నీ తల్లిదండ్రులను మిమ్మల్ని అందరినీ యిక్కడికి చేర్చింది చిరంజీవే కానీ ఈ స్థానంలోకి ఆమె ప్రవేశించలేదు. అక్కడ ఇందీవరుడి దుష్టశక్తులు కావలి ఉంటాయి. అక్కడా నీ కార్యం సానుకూలం అయిన తర్వాత ఇక్కడికి చేరుకో. ఈలోగా రక్తదంతుడి విషయంతోబాటు ప్రచండుడిని ఆ కాపాలకుడిని నేను నిర్వీర్యులను చేస్తాను. తక్షణం బయలుదేరండి." ఆజ్ఞాపించాడు ధర్మపాదుడు.

వెంటనే విజయుడు, పద్మగంధి అందరి వద్దా సెలవు తీసుకుని ఆ చోటులోంచి కదిలారు.

గుహాంతర్భాగంలో ఉండే తక్కిన వారు దీర్ఘాలోచనల్లో మునిగి పోయారు. ముఖ్యంగా ధర్మపాదుడూ, ఆనందవర్మ ఆ ప్రచండుడినీ కాపాలకుడినీ గురించి ఆలోచనలో పడ్డారు.

o o o

ప్రచండుడి ద్వారా శక్తి సంపాదించుకున్న కాపాలకుడు శ్వేత సముద్రం దాటి జ్వాలా ద్వీపంలోకి ప్రవేశించ గలిగాడు. అతడి వద్ద ఉండే దివ్యగమన శక్తి సాయంతో ఇందీవరుడి అనుచరుల దృష్టిలో పడకుండా ద్వీపంలో పాదం మోపాడు కాపాలకుడు.

అతడికి ఎన్నో క్షుద్రశక్తులు సాయం ఉన్నప్పటికీ ఆ ద్వీపంలోని పరిస్థితులను గమనించడంతో ఉలికిపాటు చెందాడు అతడు.

కాపాలకుడు ఆ ద్వీపం చేరే సమయానికి ఇందీవరుడు గంధర్వలోకం వెళ్ళి ఉన్నాడు. స్ఫటిక శిలానిర్మిత భవనం ముందు భాగంలోకి కదిలాడు కాపాలకుడు,

ముఖద్వారం వద్ద ఉండే ఇందీవరుడి ముఖ్యానుచరులైన జంభీరుడు అతడి సోదరుడు అడ్డుకున్నారు,

"ఏయ్....! ఎవర్నువ్వు? ఈ ద్వీపంలోకి ఎలా ప్రవేశించ గలిగావు? నిజం చెప్పకపోతే నిన్నిక్కడే భస్మం చేయగలం." వికృతాకారులయిన ఆ రాక్షసవీరులు అనిన మాటలకు అదిరిపడ్డాడు కాపాలకుడు.

ఇక లాభంలేదని తన మనసులో ఇందీవరుడిని స్తోత్రం చేయడం మొదలుపెట్టాడు కాపాలకుడు.

చిత్రమాలాదేవి మందిరములో ఉన్న ఇందీవరుడి చెవుల్లో పడ్డాయి ఆ స్తోత్రాలు.

ఆశ్చర్యంతో అరక్షణమయినా అక్కడ వుండకుండా



జ్వాలా ద్వీపం బయలుదేరాడతడు. అతడు వచ్చేసరికి తమ శక్తుల సాయంతో కాపాలకుడిని బంధించి వుంచారు జంభీర సోదరులు.

"జంభీరా! అతడిని వదలివేయండి!" వికృతాకారంతో వున్న ఇందీవరుడు మేఘ గంభీర స్వరంతో పలికాడు.

"కాపాలకా! నువ్వు ఎవరో ఎవరి సాయంతో ఇక్కడికి రాగలిగావో నేను గ్రహించాను. నువ్వు పగ సాధించ దలచుకున్న ధర్మపాదుడు ఎవరోగాదు. నా మిత్రుడే. అతడి విషయంలో ప్రస్తుతం ఏం చేయడానికీ అవకాశము లేదు. కాని నీకు నేనన్ని విధాలా సాయ పడగలను." అంటూ మందిరము లోపలికి తీసుకెళ్ళాడతడిని.

ఆ యిరువురూ ఏవో విషయాలను గురించి చర్చించు కుంటూ వుండి పోయారు! సమయము వృధాగా గడచి పోతూ ఉంది

సంభాషణ ఆపాడు ఇందీవరుడు. ఉన్నట్టుండి తన కుడి చేతిని ముందుకు చాపి "రక్తపింజా! వెళ్ళి ఆ ఇరువురినీ నిరోధించు" గంభీర వచనాలతో పలికాడతడు.

"కాపాలకా! ఆ ఉజ్జయిని యువరాజు విజయసింహుడు కారణజన్ముడు. గంధర్వ రాకుమారితో కలిసి నవనిధుల్లో ఒకటయిన నాగలోకంలోని కాళీ ఆలయములోని విగ్రహం వద్దకు బయలుదేరాడు. ఏదో విధముగా అతడి ప్రయత్నాన్ని ఆపాలి." అంటూ కొంత సమయము ఆలోచించిన ఇందీ

వరుడు "జలకేశినీ!" అంటూ భయంకరమయిన స్వరముతో పలికాడు అతడు. మరు ఘడియలో యవ్వనప్రాయంలో వున్న నవయవ్వనవతి అయిన ఒక సుందరి వినూత్న శోకడలను ప్రదర్శిస్తూ వారి ఎదుట ప్రత్యక్షమయింది.

"ఆన....నాయకా! ఆన!" ఎంతో వినయముగా తల వంచి పలుకరించింది ఆ పడతి.

ఆమె అందచందాలనే పరిశీలనగా పరికిస్తున్నాడు కాపాలకుడు.

"జలకేశినీ! ఒక అందమయిన మానవ యువకుడినీ, మరో గంధర్వ యువతిని నిరోధించడానికి రక్తపింజరుడు వెళ్ళాడు. నువ్వు కూడా ఆతడిని అనుసరించి వెళ్ళి అ యిరువురినీ నీ నివాసానికి తీసికెళ్ళు. జలకేశిని అంటే ఏమిటో నిరూపించు." ప్రళయగర్జన వంటి స్వరముతో అజ్ఞాపించాడు ఇందీవరుడు.

"చిత్తం నాయకా! చిత్తం!" శిరస్సు వంచి వినయముగా బదులిచ్చి తక్షణము అదృశ్యురాలయిందా జవ్వని,

"ఆశ్చర్య పోతున్నావా కాపాలకా? నువ్వు భావించినట్లు అందమయిన యువతి మాత్రమే గాదు జలకేశిని. భయంకర రాకృతిలో ఉండే జలరాక్షసి కూడా. కామరూప విద్య తెలిసిన కామపిశాచి. సముద్రగర్భంలో అత్యంత భయంకర అనుకూలాలు కలిగిన రహస్య ప్రవేశంలో వసతి ఏర్పరచుకొని వున్నది.



ఆమె దృష్టిలో ఎవరూ పడనేకూడదు. పడటం అంటూ జరిగితే వారి చరిత్ర అంతటితో అంతమయినట్లే. అహ్హా.... అహ్హా....హ్హా....!" అంటూ భయంకర వికటాట్టహాసం వెలువరించాడు ఇందీవరుడు.

అతడి అట్టహాసంతో జ్వాలాద్వీపం అంతా గజ-గజ వణకి పోయింది.

"కాపాలకా! యిక పద, ఆ ధర్మపాదుడిని ఎలా మట్టు పెట్టాలో నేను తెలియ జేస్తాను. ముఖ్యంగా అతడి కుమార్తె నవమోహిని కోసమైనా నీకు సాయం చేస్తాను." అంటూ తన కుడిచేతిని ముందుకు చాపాడు ఇందీవరుడు.

అంతవరకు మింటి కెగసినట్లు జ్వాజ్వలంగా వెలుగుతూ వున్న అగ్నిజ్వాలలు అదృశ్యమయి వాటి స్థానంలో శ్వేత రంగులో మిల-మిలలాడే మంచు పర్వతచరియలు ప్రత్యక్షమయాయి. కాపాలకుడు ఆశ్చర్యంలోంచి బయటపడక ముందే యిరువురూ జ్వాలాద్వీపంలోంచి అదృశ్యులయ్యారు.

ఉజ్జయినీ రాజధాని నగరంలో రక్తదంతుడి రహస్యాలోచనా మందిరంలో ప్రత్యక్షమయారు వారు యిరువురూ.

రక్తదంతుడు, ప్రచండుడు, జ్వాల దీర్ఘాలోచనలో మునిగి వున్న సమయానికి ఆ మందిరములో ప్రత్యక్షమయారు ప్రస్తుతం ఇందీవరుడు మారువేషంలో ఉండడంతో ఎవరికీ ఏమీ అర్థంగావడంలేదు.

"ఇందీవరులకు నమస్సులు...." అతడు ఎవరయిందీ

గుర్తించిన ప్రచండుడు లేచి నిల్చుంటూ వినయంగా వచించాడు. తక్కిన వారు సయాతం అతడిని అనుకరించారు. నవ్వు ముఖంతో ఉచితాసనం మీద అధివసించిన ఇందీవరుడు అందరినీ కలయజూస్తూ కంఠం విప్పాడు.

విప్రవేషంలో ఉన్న ఇందీవరుడు తెలియచేస్తున్న మాటలను వినడం మొదలుపెట్టారు అందరూ.

o o o

అదృశ్యులయిగాకుండా గగనతలంలో నాగలోకం వైపు శరవేగంతో ప్రయాణం చేస్తూ ఉన్న పద్మగంధి విజయులు అదిరిపడ్డారు. తమ దారిని నిరోధిస్తూ ప్రత్యక్షమైన రక్త వర్గంలోని శిలాజాన్ని చూడగానే వారికేమీ అర్థంగాక ఆలగె నిల్చుని ఉండిపోయారు.

"పద్మగంధీదేవీ.... ఏమిటీ నిరోధం—?" ఆశ్చర్యంతో ప్రశ్నించాడు విజయుడు. అప్పటికే ఆ యిరువురి నడుమ తలెత్తి ఉంది తొలికరి వలపు.

"మహావీరా....! రక్త పింజరుడనే మాయావి శిలాజం రూపందాల్చి మన దారికడ్డు వచ్చాడు. ఇందీవరుడికి వుండే ప్రధమానుచరుల్లో వీడు ముఖ్యుడు." తీవ్రంగా ఆలోచిస్తూ బదులు పలికింది ఆమె.

అంతటితో విజయుడి ఆవేశం అవధులు దాటిపోయింది. భరాలున వెలుపలికి లాగాడు వీరభేతాళ శక్తి నిబిడీకృతమయిన దివ్యాయుధాన్ని. మెరుపు వేగంతో శిలాజం మీదికి లంఘించాడు అతడు.



భయంకర వికటాట్టహాసాలు వెలువరిస్తూ నిజరూపం దాల్చిన రక్తపింజరుడు వికృతాకారంతో ఉ దే గదాయుధాన్ని చేత ధరించి విజయుడిని ఎదుర్కొన్నాడు. రక్తపింజరుడు కొంత సమయము పోరాడిన తరువాత క్షీణించిపోతూ చివరగా ఇందీవరుడిని తలచుకుని తన చేతిలోని ఆయుధాన్ని ఆ రాకుమారుడి మీద ప్రయోగించాడు.

"జై వీరభేతాళా....! అంటూ తన దివ్యాయుధాన్ని సయాతం ముందుకు విసిరాడు విజయసింహుడు.

శూన్యంలో కలుసుకున్నాయి ఆ రెండు ఆయుధాలు ప్రళయం ఏర్పడినట్లుగా శబ్దాన్ని సృష్టిస్తూ ఏర్పరచసాగాయి వికృతమయిన శబ్దాల్ని.

యువరాజు విజయుడు ప్రయోగించిన ఆయుధంలోంచి వెలుపలికి వచ్చింది ఒక సూక్ష్మమయిన విచిత్రాకారము. క్షణాల్లో అది మేరుపర్వతంలా పెరిగిపోయి భయంకరమైన భేతాళరూపాన్ని దాల్చింది. వెంటనే పారిపోవడానికి ప్రయత్నించబోతున్న రక్తపింజరుడిని పట్టుకుని తన నోటిలో ఉంచుకుని గుటుక్కున మింగింది ఆ ఆకారం.

ఆశ్చర్యంగా విజయుడు పద్మగంధీ ఆ ఆకారం వైపు చూస్తూ వున్నంతలోనే ఆ ఆకారం అదృశ్యమయి ఆ దివ్యాయుధంలోకి జొరబడింది. తిరిగి ఆ ఆయుధం యధా ప్రకారము విజయుడి చేతిలోకి చేరుకుంది.

"గంధర్వ రాకుమారీ....! యిక పదండి." అంటూ

ముందుకు కదలబోయాడు విజయుడు. ఇంతలో బంగారు వర్ణంలో మెరిసిపోతున్న శిరోజాలు అతడిని పద్మగంధిని కదలనీయకుండా పెనవేయడం, ఆ ఇద్దరినీ ఎక్కడికో లాక్కుపోవడం అంతా క్షణాల్లో జరిగిపోయింది.

○ ○ ○

"ఆనందవర్మా—! రక్తపింజరుడిని అంతం చేయగలిగిన విజయుడు మాయావిని అయిన జలకేళిని చేతుల్లో చిక్కుపడ్డా ." అంటూ అంతవరకు జరిగిన సంఘటనలన్నీ వివిస్తరంగా తెలియచేసాడు ధర్మపాదుడు.

"మిత్రమా ధర్మపాదా—!" విక్రమసింహుడు ఎంతో కంగారును వ్యక్తం చేసాడు ముందుకు వంగుతూ.

"ఎవరూ కంగారు పడకండి—! అనుక్షణం స్త్రీని వెన్నంటి ఉండే నా కుమార్తె నవమోహిని, ద్విశుంభుడు జలకేళిని వెంటబడ్డారు." అంటూ కళ్ళు తెరిచాడు ధర్మపాదుడు,

"మిత్రమా! యిక మీదట జరగబోయేదేమిటో తెలీదం లేదు " కంపితస్వరంతో అడిగాడు అతడు.

"ఆనందవర్మా—! వారికెలాంటి భయమూ లేదు. నా కుమార్తె వద్దవుండే శిరోభూషణమయిన దివ్యమణి, పద్మగంధి కంఠంలోఉండే దివ్యహారముండేంతవరకు ఇందీవరుడే కాదు ఆ మృత్యుదేవత అయినా సాహసించి యువరాజును చేరి పారచూడలేదు. ప్రస్తుతం మరో సమస్య ఎదురు



కామన్నది." అంటూ ఆలోచనల్లోకి జారిపోయాడు ధర్మపాదుడు.

"ఏమిటి మిత్రమా! ఏమిటా సమస్య?"

"ద్రోహి అయిన యిందీవరుడితో చేతులు కలిపాడు మూర్ఖుడయిన కపాలకుడు. ప్రస్తుతం ఇందీవరుడు ఉజ్జయినీలోనే విప్రరూపంలో ఉన్నాడు, మాంత్రికుడయిన ఆ ప్రచండుడి సలహా యిదంతా. ఆ ముగ్గురూ కలిసి చాముండీ పంచాక్షరీ అభిచారహోమాన్ని నిర్వర్తించడానికి సన్నాహాలు గావిస్తున్నారు ఆ హోమం సఫలీ కృతం కావడం అంటూ జరిగితే మన వునికి బయట పడ్తుంది. తక్షణం ఆ ప్రయత్నాలను భగ్నం చేయాలి!" అంటూ రెండు క్షణాల్లో కళ్ళు మూసుకున్నాడు ధర్మపాదుడు.

ఆ తరువాత మెల్లగా అతడు ఏదో విషయాలను వారికందరికీ తెలియచేసి ఆ గుహలోంచి అదృశ్యుడయాడు.

అతడు వెళ్ళిన కొంత సమయానికి మారువేషాలు ధరించిన కీర్తివర్మ, కల్పవల్లీ ఉజ్జయినీ వైపు బయలుదేరారు. ప్రస్తుతం వారు కోయవారి వేషాలు ధరించి ఉన్నారు.

* * *

ఎటుచూసినా జలరాశి తప్ప మరేమీ అగుపించని ఆ కడలి గర్భంలో వింత కాంతులతో ప్రకాశిస్తూన్న ఆ భవనంలోని గదులను పరిశీలనగా చూస్తూ ఉండిపోయారు పద్మగంధి,

విజయసింహుడు. తమ చేతుల్ని కదలించడానికయినా అవకాశం ఎంతమాత్రం లేకుండా తమ శరీర అవయవాల్ని బంధించి వుంచిన ఆ బంగారు రంగుకేశాలను చూస్తూనే ఆలోచనల్లోకి జారిపోతున్నారు వారిద్దరూ.

తమను ఆ విధంగా బంధించింది ఎవరో వారికి అర్థం గావడంలేదు. ఎంత ఆలోచించినప్పటికీ విజయుడు పద్మగంధి వైపే చూస్తూ ఉన్నాడు

ఇంతలో ఆ మందిరము అంతా కోటివీణలు మ్రోగుతున్న స్వరాలతో ప్రతి ధ్వనించిపోయింది. ఆశ్చర్యచకితుల ఆ యిరువురూ అలాగే వున్నట్లే మృదుమధురమయిన ఒక యువతి కంఠం యిలా వినవచ్చింది.

"ప్రేమికులు చాలా బాధపడ్తున్నట్టుగా ఉంది. మీ యిరువురినీ బాధపెట్టడం నాకూ యిష్టంలేదు. కానీ సుందరుడూ నవయవ్వనంలో వున్న ఈ రాజకుమారుడూ నా కోరికలను తీర్చగలిగితే నేను ఎట్టి పరిస్థితుల్లోనూ మిమ్మల్ని బాధపెట్టకుండా వదలిపెట్టగలను." అంటూ వారి కళ్ళెదుట ప్రత్యక్షమయింది జలకేశిని.

ఆశ్చర్యంగా ఆమెను చూసారు వారిరువురూ.

క్షణాల్లో ఆమె ఎవరయిందీ గ్రహించింది పద్మగంధి.

"మహావీరా! ఇది జలకేశిని అనే జలరాక్షసి. దీని చేతుల్లోంచి బయటపడటం అందరికీ సాధ్యంగాదు. తక్షణం ఆ భేతాళ చక్రవర్తిని తలంచుకోవడం తప్ప ప్రస్తుతం మనము చేయగలిగింది ఏదీలేదు." పద్మగంధి మాటలు వింటూనే వగలుపోతూ తన బరువయిన శరీరాంగాల్ని కదలిస్తూ మోహావేశంలో ముందుకు వస్తూన్న జలకేశిని వంక చూస్తూ ఉండిన విజయుడు వెంటనే కళ్ళు మూసుకున్నాడు

జలకేశిని తనను సమీపించకముందే భేతాళ స్తోత్రం మొదలుపెట్టాడతడు. రెండు క్షణాలయినా గడవక ముందే అతడి వద్ద వుండే దివ్యాయుధంలోంచి వెలువడ్డాయి అత్యంత ప్రకాశవంతమయిన కాంతి పుంజాలు. అవి పద్మగంధి విజయుల బంధాలను తొలగించి జలకేశిని వైపు మరలాయి. మోహావేశంలో ఉన్న జలకేశిని ఏర్పడమన్న ప్రమాదాన్ని ముందుగా పసిగట్టలేకపోయింది.

దివ్యాయుధంలోంచి వెలువడిన ఆ తేజోరాశి జలకేశినిని తాకడంతో ఆమె "కెవ్వు"న ఆర్తనాదం వెలువరించింది. ఆర్తనాదం వెలువరించడం పూర్తిగాక ముందే నిలువెత్తు అగ్నిజ్వాలల మధ్య భస్మరాశిగా మిగిలిపోయింది ఆమె

నిరాధారంగా ప్రస్తుతం విజయుడు, పద్మగంధి జలరాశిలో నిల్చుని ఉండిపోయారు జలకేశిని విచిత్రభవనం అదృశ్యమయింది.

"పద్మగంధీ—! ఇక మనము ఆలస్యం చేయకుండా నాగలోకం వైపు బయలుదేరడం మంచిది" అంటూ గంభీరంగా పలికాడు అతడు.

"అలాగే రాకుమారా!" చిరునగవుతో అతడినే చూస్తూ

అంది పద్మగంధి. వెంటనే యిరువురూ ఆ చోటులోంచి నాగలోకం వైపు బయలుదేరారు.

* * *

రకరకాల నాగులతో నిండిన నాగలోకం ఎంతో పుణ్యప్రదేశం. నాగరాజు భవనానికి కొంత దూరములో ఉంది కాళీ ఆలయం. ఆలయం ముందు భాగములో నాగ రాకుమారి నాగిని తన అనుచర సమూహంతో ఆలయానికి కాపలికాస్తూ వుంది.

పద్మగంధితో కలిసి వుజ్జయిని రాకుమారుడు విజయుడు నాగలోకము చేరేసరికి అదృశ్యరూపం దాల్చదలచారు.

"రాకుమారా—! మీరు నా చేతిని బిగించి పట్టుకోవడం మరవకండి! ఈ క్షణం నుండి నాగిని మనకు లొంగేంత వరకు అదృశ్యులుగా ఉండడం ముఖ్యము." నెమ్మదిగా అంది ఆమె.

ఆ మాటలు వింటూనే ఒక్క క్షణం సందేహించాడు విజయుడు.

"పద్మగంధీ—! భూలోకంలో నే మా సాంప్రదాయం ప్రకారం యవ్వనంలోని యువతీ యువకుల కరస్పర్శ భార్యాభర్తలకే చెల్లుతుంది." అంటూ సందేహంగా ఆమె ముఖంలోకి చూసాడు విజయుడు. ఆ మాటలు వింటూనే ఆమె మరింతగా సిగ్గుతో శిరస్సు వాల్చుకుంటూ ఎప్పటి



కయినా అవి జరగవలసిందే కదా ప్రియా అంటూ తానే చొరవగా అతడి చేతినందుకుంది.

పద్మగంధి కరస్పర్శతో అతడి శరీరమంతా పులకించి పోయింది. మరు ఘడియలో ఇరువురూ అదృశ్యమయ్యారు.

ప్రస్తుతం అదృశ్యరూపులయిన ఆ ఇరువురికీ ఒక్క విషయం తెలీదు. తమవెంట అనుక్షణం పాతాళ రాక్షస రాకుమారి నవమోహిని ఆమె అంగరక్షకుడు అయిన ద్విశుంభుడు ఉన్నారని వారికి తెలిసే అవకాశంలేదు.

కాళీ ఆలయంవైపు కదిలారు ఇరువురూ.

ఆలయ ద్వారాలు బంధింపబడి ఉన్నాయి. ఆలయం ముందు భాగంలో నాగిని చేత కత్తి ధరించి కావలాకాస్తూ వుంది. ఎంతటి అపూర్వశక్తి అయినప్పటికీ ఆమెనుకాదని లోనికి ప్రవేశించడం దుర్లభం.

"ఆగండి!" పిడుగుపాటులా ధ్వనించింది నాగిని కంఠం, అప్పటికి పద్మగంధితోకలిసి యువరాజు ద్వారంవద్దకు చేరుకొని ఉన్నాడు.

"పద్మగంధీ! దేవకాంతవైయుండి దొంగచాటుగా నాగలోకంలోకి నరుడితోకలిసి రావడంగాక నా ఆధీనంలో ఉండే ఈ కాళీ ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడం ఎంతో సాహసం. నిన్ను క్షమించలేను" ప్రళయకాల గర్జనలా వుంది నాగినీదేవి కంఠం.

"నాగినీ! అనవసరంగా దురుసుతనంతో ప్రవర్తించడం

తగదు. నీవద్ద అపూర్వమైన నాగశక్తులున్నట్లే ఇతరుల వద్ద కూడా ఉంటాయని మరచిపోతున్నావు. నిన్ను అవమానపరచాలనిగానీ, కించపరచాలనిగానీ నేను ప్రయత్నించలేదు. నా అభిమతం వేరు. లోకకళ్యాణార్థమై మేము పడుతున్న శ్రమను గుర్తించకుండా అనవసరమైన ప్రేలాపనలు చేయటం ధర్మవిరుద్ధం అవుతుంది" అదృశ్యరూపంలో ఉండిన పద్మగంధి ఎంతో తీవ్రంగా మందలించింది.

"పద్మగంధీ! నీ సమాధానాలు నాకవసరంలేదు. మీరు నన్ను జయించందే లోనికి ప్రవేశించేందుకు అనుమతించను" అంటూ తీక్షణమైన దృక్కులతో ఆ ఇరువురి మీదకు తనలోని కాలకూటాన్ని విరజిమ్మింది నాగినీదేవి. ఆమె అలాంటిపని ఏదో ఒకటి చేస్తుందని ముందుగానే పసిగట్టిన పద్మగంధి తన మెడలోని దివ్యహారాన్ని తీసి విజయుడి కంఠసీమలో అలంకరింపచేసింది.

ప్రళయాగ్ని స్వరూపంతో ముందుకు వచ్చిన ఆ అగ్ని జ్వాలలు వారిని సమీపించలేకపోయాయి.

అప్పటికే విజయుడి కరచాలనంలో సూక్ష్మశరీరుడయి ఉన్న వీరభేతాళుడు వెలుపలికి వచ్చి నాగినీదేవి ఎదుట ప్రత్యక్షమయ్యాడు!

"అమ్మా నాగినీదేవీ! తొందరపడకు. నిన్ను అధిగమించి ఈ ఆలయంలోకి ప్రవేశించిన వ్యక్తిని నువ్వు వివాహం చేసుకోగలనని ప్రకటించి ఉన్నావు. దేవీవర



ప్రసాదితుడైన ఉజ్జయినీ యువరాజు నీకు తగిన భర్త. వారిని ఆలయంలోకి ప్రవేశించనివ్వు. నువ్వు ఏ విధంగానూ వారిని నిరోధించలేవు" అంటూ గంభీరంగా పలికాడు వీరభేతాళుడు. అతడు ఆమె కళ్ళకు తమ ఆరాధ్యుడైన నాగభేతాళ చక్రవర్తిలా అగుపించాడు.

వాస్తవంలో భేతాళుడు ఏ లోకవాసులకయినా పూజ్యనీయుడే గావడంగాక ఆయా లోకవాసులకు ఆయా రూపాలలో అగుపించడం పరిపాటి.

"మహాత్మా! క్షమించండి. నేను తొందరపడ్డాను. మీ ఆజ్ఞ ప్రకారం చేయగలను" అంటూ పద్మగంధిని సమీపించింది.

"సోదరీ పద్మగంధీ! నా తొందరపాటుకు మన్నించు. వెంటనే ఆలయంలోకి ప్రవేశించండి" అని ఎంతో వినయంగా పలికింది నాగరాకుమారి.

మరుక్షణంలో భేతాళుడు అదృశ్యుడయ్యాడు. ఆలయ ద్వారాలు తెరచుకున్నాయి. అందరూ లోనికి ప్రవేశించారు.

నిలువెత్తులో సజీవమూర్తిలా కన్పించింది కాళీ విగ్రహం. విగ్రహం సమీపంలోకి వచ్చిన వెంటనే అక్కడే ఉన్న గదను చేతుల్లోకి తీసుకుని శక్తికొద్దీ విగ్రహం ముందున్న బలిపీఠంమీద బాదాడు విజయుడు. వెనువెంటనే వినవచ్చింది భయంకరమైన శబ్దం. చెవులు చిల్లులుపడేలా విపరీతమైన శబ్దంతో ఆ పీఠం వ్రయ్యలుగావడం ఆ పీఠం క్రింది భాగంలో

ఒక నవరత్న ఖచితమైన మందసం ప్రత్యక్షం కావడం అంతా క్షణంలో జరిగిపోయింది. ఆ మందసాన్ని వెలుపలికి తీశాడు విజయుడు. అందులోనే ఉంది నవనిధులకు సంబంధించిన ఒక రజిత ఫలకం. ఆ ఫలకాన్ని తన చేతుల్లోకి తీసుకోవడంతో ఆలయంలోని గంటలు గణ-గణమంటూ విపరీతంగా ధ్వనించడం మొదలుపెట్టాయి.

నాగలోకమంతా ప్రతిధ్వనించిపోయింది.

"ప్రియా! నాగకుమారిని వివాహం మీరే స్వీకరించక తప్పదు" విజయుడిని అంగీకరింపచేసి ఆ చోటులోంచి బయలుదేరారు అందరూ. ప్రస్తుతం వారు పాతాళ రాక్షసలోకం వైపు బయలుదేరారు

○ ○ ○

"హాయ్ క్షుద్రకుంకా! ఈ ఇందీవరుడి శక్తులనే నిర్జించి నాగలోకంలోని కాళీ ఆలయ బలిపీఠం క్రింద రజిత ఫలకాన్ని సాధిస్తావా? ఇక నిన్ను ఉపేక్షించరాదు. నీ అంతిమ సమయం దగ్గర పడింది" అంటూ ఉజ్జయినీ నగరంలో విపరీతమయిన ఆవేశంతో కేకలు పెట్టడం మొదలుపెట్టాడు అతడు. ఆ మందిరంలో ఉండే వారందరూ అదిరిపడ్డారు. ముఖ్యంగా ప్రచండుడు, కాపాలకుడు విపరీతంగా కంగారుపడ్డారు.

"మహాత్మా! ఏం జరిగింది? ఎవరిమీద మీరు ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు?" అడిగారు ఇరువురూ.



రక్తదంతుడయితే గిజ-గిజలాడిపోతున్నాడు. అతడికి కర్తవ్యం అసలు అర్థంగావడంలేదు.

"ఆ నీచుడు ధర్మపాదుడు గంధర్వరాకుమారి వెంట ఉజ్జయినీ యువరాజును బయలుదేరదీశాడు నాగలోకానికి. నాగలోకంలో వారికి ఆ భేతాళుడు సాయం చేయడంలో నవనిధులకు సంబంధించిన రజితఫలకాన్ని సాధించాడు విజయుడు. ఇక పాతాళ రాక్షసలోకంలోని ఆలయాన్ని కూడా వారు చేరుకోకుండా వదలరు. అదే జరిగితే మన మంత్రం సర్వనాశనంగాక తప్పదు" అంటూ రెండు క్షణాలు మౌనం వహించిన ఇందీవరుడు తన కుడిచేతిని ముందుకు చాచాడు.

"మాయా?" అరిచాడు బిగ్గరగా. అతని కంఠంలోంచి వెలువడిన ఆ మాటలు వినగానే అదిరిపడ్డారు అందరూ.

వెనువెంటనే వికృతరూపిణి అయిన ఒక రాక్షస యువతి అతనిముందు ప్రత్యక్షమైంది.

"ఆజ్ఞ నాయకా!" శిరస్సువంచి నమస్కరిస్తూ గంభీరంగా పలికింది ఆమె.

"మాయా! వెంటనే నువ్వు పాతాళ రాక్షసలోకం బయలుదేరిన వెంటనే నీ అనుచరులనందరినీ తీసుకెళ్ళి ఆ లోకంలోని కాళీ ఆలయంవద్ద అదృశ్యరూపంలో కాపలాగా ఉండి ఉజ్జయినీ యువరాజు విజయుడు గంధర్వ రాకుమారి పద్మగంధి, నాగినీదేవిని అంతం చేయడం మరచిపోకు. తక్షణం

బయలుదేరు" అని ఆజ్ఞాపించాడు అతడు. వెంటనే ఆ రాజమందిరంలోంచి అదృశ్యురాలయింది మాయ.

"ప్రచండా! వెంటనే మీరు చండీచాముండీ అభిచారాన్ని ప్రారంభించండి. ఆ దేవి రూపాల్లో ఏది ప్రత్యక్షమైనప్పటికీ వెంటనే మన ఆశయాలు నెరవేరగలవు" అని గంభీరంగా చెప్పాడు అతడు.

ధర్మపాదుడుండే ప్రదేశం తెలుసుకొనే ప్రయత్నంలో పడ్డాడు అతడు.

○ ○ ○

విజయసింహుడు, పద్మగంధి తమను వదలి వెళ్ళిన తర్వాత కల్పవల్లిని, కీర్తివర్మను మాయ వేషాలలో ఉజ్జయినీకి పంపించాడు ధర్మపాదుడు. వారు నగరం చేరుకునేసరికి సరిగ్గా సాయంకాలం ప్రొద్దుగ్రుంకే సమయమైంది. రాజబాట వెంట కోయల వేషంలో ఉండే ఆ ఇవురూ నగరంలోని విశేషాలను తెల్సుకుంటూ ముందుకు బయలుదేరారు.

ప్రస్తుతం వారి ధ్యేయం ఒక్కటే. ఏవిధంగానయినా సేనాధిపతిని పట్టుకుని అతనిద్వారా కొన్ని రహస్యాలను తెలుసుకోవాలి. సేనాధిపతికోసం వెదుకుతూ బయల్దేరాడు అతడు. కల్పవల్లి మౌనంగా అతడిని అనుసరిస్తూ ఉంది. రాత్రి మొదటి యామం మొదలవుతున్న సమయానికి నగర ముఖద్వారం వద్దకు చేరుకున్నారు ఇరువురూ.



ముఖద్వారం దాటబోతున్న సమయానికి ఎదురుగా వచ్చారు సేనాధిపతి దుర్జయుడు.

అతడివెంట మరో నలుగురు సైనికులున్నారు.

అందమయిన కల్పవల్లి కోయపడుచు వేషంలో మరింత అందంగా అగుపించడంతో ఆతడు తన కోరమీసాలను మెలికవేస్తూ కోరచూపులు చూసాడు కల్పవల్లివైపు.

దుర్జయుడ్ని చూడగానే విపరీతమైన ఆవేశానికి లోనయ్యాడు కీర్తివర్మ సయితం. అమాయకుడిలా అతడినే చూస్తూ "దొరా! ఏమిటలా చూస్తున్నారు? మీకేమయినా దృష్టి లోపం ఉందా? మావద్ద ఎంతో అమూల్యమైన మందులున్నాయి. వశీకరణానికి ఉపయోగపడే ఇతర వన మూలికలున్నాయి" అంటూ అచ్చం కోయవాడిలా పలికించాడు అతడు. కీర్తివర్మ మాటలు వినగానే సంతోషంతో అశ్వంమీదనుండి క్రిందకి దిగాడు అతడు. అతడి వదనంలో అనేక రకాల భావాలు కదలాడుతూ ఉండటంతో కల్పవల్లినే పరిశీలనగా చూస్తూ "వశీకరణానికి ఉపయోగపడే వన మూలికలు యివ్వు" అంటూ ఎంతో వినయంగా చెప్పాడు దుర్జయుడు. వెంటనే తనవద్ద వుండే జోలెలోంచి ఓ మూలికను వెలుపలికి తీసి అతడి చేతిలో వుంచాడు.

"దొరా! ఈ మూలికను రసంతీసి కళ్ళలో పిండాలి!"

"రేయ్ కోయా! ఆ పనేదో నువ్వే చేయ్" గర్వంగా పలికాడు అతడు. వెంటనే కీర్తివర్మ ఆ మూలిక రసం పిండి

దుర్జయుడి కళ్ళలో పిండాడు. ముందు చల్లగానే వున్నా ఆటు తరువాత విపరీతమయిన మంటలు పుట్టసాగాయ్ అతడి రెండు కళ్ళూ.

"మోసం....దగా" అరుపులు ప్రారంభించాడు. వూహించ సంతటి వేగంతో అతడి కరవాలాన్ని ఛరాలున వెలుపలికి లాగి ఒక్క సారిగా తక్కినవారి మీదకు దూకాడు కీర్తివర్మ.

రెండు ఘడియలలోగా అందరినీ యమ సదనానికి పంపాడు కీర్తివర్మ.

"రేయ్ దుర్జయా! కామాంధుడా! యిక నీ కళ్ళు ఎవరిని చూడటానికీ వుపయోగపడవు. నీకు సరి అయిన శిక్ష యిదే అనుభవించు" అంటూ ఆ చోటులోంచి అవతలికి కదిలాడు కీర్తివర్మ, అతడి వెంట కల్పవల్లి. బయలుదేరింది ప్రస్తుతం వారు ఆ ప్రదేశంలోంచి అడవి వైపు ప్రయాణం కొనసాగించడం మొదలు పెట్టారు.

o o o

పాతాళ రాక్షసలోకం చేరుకున్న విజయుడూ, పద్మగంధి నాగిని కాళీ ఆలయం వైపు బయలుదేరారు. అప్పటికే యాందీవపుడి కల్పితమయిన మాయ ఆమె అనుచరులు అక్కడకు చేరుకుని వున్న విషయం వీరికి ఎంత మాత్రం తెలీదు.

ఆలయం వద్దకు వారు చేరుకోక ముందే మధ్య దారిలో ఉన్నట్టుండి ప్రత్యక్షమయింది నవమోహిని. ద్వికుంభుడు కూడా ఆమెతోపాటు వారి ఎదుట సాక్షాత్కరించాడు.



"సోదరీ నవమోహినీ! నువ్వా" ఎంతో ఆప్యాయతతో పలకరించింది నాగినీదేవి. ఆశ్చర్యంగా ఆమె ముఖం వంకనే ప్రత్యేకంగా చూడటం మొదలు పెట్టాడు విజయుడు.

అప్పటి వరకు తాను అదృశ్య రూపంలో వుండి విజయ సింహుడికి ఎలా సాయపడిందీ వివరంగా చెప్పింది నవ మోహిని. ధర్మపాదుడు ఆమె తండ్రి అని తెలియగానే విజయుడు ఎంతో సంతోషించాడు.

"అందరూ నే చెప్పేది జాగ్రత్తగా ఆలకించండి!" అంటూ ఆలయం ముందు మాయ ఆమె అనుచరులున్న విషయం తెలియపరిచింది నవమోహిని. ఆ మాటలు విన గానే విపరీతమయిన ఆవేశంతో వణికిపోయింది నాగిని.

"సోదరీ! నువ్వు గానీ యితరులు ఎవరు గానీ భయపడ నవసరంలేదు. ఎలాగయినా ఆ నీచులకు తగిన గుణపాఠం నేర్పగల శక్తి నాలో వుంది." అంటూ కదిలింది ముందుకు.

మరు ఘడియలో భయంకర వికటాట్టహాసాలు వెలువ రిస్తూ జంబీర సోదరులతో కలసి మాయ ఆ ప్రదేశంలో ప్రత్యక్షమయింది.

"ఏయ్ నాగినీ! మొండి సాహసంతో ముందుకురాకు. నిన్ను ఈ క్షణంలోనే బూడిదగా చేయగలను" హుంక రించింది మాయ.

"మాయా! నువ్వొక మాయావినివి. దుష్టశక్తులు కలిగిన నువ్వు నన్ను ఏమీ చేయలేవు" అంటూ భయంకరమయిన

సర్పరూపం దాల్చిన నాగిని కాలకూట విషాన్ని వెలిగ్రక్కుతూ బుసలు వెలువరించసాగింది.

జంబీర సోదరులు వెంటనే విపరీతమయిన ఆవేశంతో కదిలారు ముందుకు.

"ద్విశుంభా! ఆ దుర్మార్గులనిద్దరినీ అంతంచేయ్" అప్పటి వరకు మౌనంగా వున్న నవమోహిని ఆజ్ఞాపించింది. కానీ ద్విశుంభుడిని ఆపి భేతాళ ప్రసాదితమయిన దివ్యాయుధాన్ని ధరించి దూకాడు ముందుకు విజయుడు. ఉగ్రమూర్తిలా ఆ రాక్షస వీరులను ఎదుర్కొన్నాడు.

మరుక్షణంలో అసంఖ్యాకంగా రాక్షసవీరుల్ని సృష్టించింది మాయ.

"నవమోహినీ! శిరోభూషణం సాయంతో వారిని నిరోధించు" కంగారుగా పలికింది పద్మగంధి. ఆమె తన దివ్య హారాన్ని విజయుడికివ్వడంతో నవమోహిని చెంత నిల్చుని వుండిపోయింది.

మాయ బృందానికీ విజయుడికీ మధ్య హోరాహోరీ పోరాటం మొదలయింది. ద్విశుంభుడు సహితం విజృంభించడంతో మాయ ఆమె అనుచరులు కంగారుపడటం మొదలు పెట్టారు.

ఆ విధంగా పోరాటం వారి మధ్య నిర్విరామంగా చాలా సమయం కొనసాగింది. చివరకు నాగిని, నవమోహిని, విజయుడు, ద్విశుంభుడు విజయం సాధించారు. మాయ



ఆమె సహచర రాక్షసవీరులందరూ అంతంగావడంతో కాళీ ఆలయం లోపలకి ప్రవేశించారు అందరూ.

"రాకుమారా! అదిగో గదాయుధం. నాగలోకంలో గావించిన విధంగానే యిక్కడ కూడా నువ్వు బలిపీఠాన్ని బ్రద్దలు చేయడంగాక పాతాళ యువరాణి నయిన నన్ను స్వీకరించవలసి వుంటుంది" సిగ్గుతో తల వాల్చుకుంటూ నెమ్మ గా పలికింది ఆమె

వెంటనే ముందుకు కదిలాడు విజయుడు.

గధాయుద్ధాన్ని చేత ధరించి బలిపీఠం వైపు నడిచాడు అతడు.

గధాయుద్ధంతో బలితాపీన్ని బ్రద్దలు చేశాడు.

రెండు ఘడియలలోగా ఆ ఆలయంలో నిక్షిప్తమయి వుండిన నవనిధులకు సంబంధించిన రెండవ రక్షకఫలకాన్ని చేజిక్కించుకున్న విజయుడు దివ్యకాంతలను మువ్వురినీ వెంటబెట్టుకుని బయలుదేరాడు భూలోకంవైపు.

దివ్యకాంతలు ముగ్గురూ ఎంతో సంతోషంతో వున్నారు. విజయుడి వంటి భర్త లభించడం వారికి ఎంతో ఆనందంగా వుంది.

• • •

"మిత్రమా ఆనందవర్మా! యువరాజు నాగలోకంలోనూ, పాతాళ లోకంలోనూ విజయం సాధించి ముగ్గురు దివ్య కాంతలను వెంటబెట్టుకుని ఇటే బయలుదేరాడు. అతడిని

అంతం చేయడానికి దుర్మార్గుడయిన ఆ ఇందీవరుడు ప్రయత్నాలు ప్రారంభించాడు నేను అదృశ్య రూపంలో వెళ్ళి వారి ప్రయత్నాలను వమ్ము చేస్తాను. యువరాజు వచ్చిన వెంటనే అందరూ ఉజ్జయినీ చేరుకోండి" అంటూ ఆ గుహలోంచి అదృశ్యుడయాడు ధర్మపాదుడు. అతడి మనో నేత్రం ఎదుట దుండగుడయిన కాపాలకుడు అతడి కుమార్తే జ్వాల మెదలాడుతున్నారు.

ఇన్ని అనర్థాలకు కారణం ఆ కాపాలకుడూ, అతడి కుమార్తెననే నమ్మకంతో వున్నాడు ధర్మపాదుడు.

అప్పటికే ఉజ్జయనీలో ప్రచండుడు కాపాలకుడూ కలసి అభిచారహోమాన్ని నిర్వర్తిస్తున్నారు. అదృశ్య రూపంలో వుండిన ధర్మపాదుడు రాజభవనం చేరుకున్నాడు.

అప్పటికే యాగం మొదలయివుంది.

ఉన్నట్లుండి భయంకర వికటాట్టహాసాన్ని వెలువరిస్తూ తన శాపరూపంలో ప్రత్యక్షమయాడు ధర్మపాదుడు. ఇందీవరుడు అక్కడ లేకపోవడంతో ఆ వికృతరూపంలో వున్న దెవరో వారికి అంతుపట్టడంలేదు

"రేయ్ కాపాలికా! నీ గురువయిన ఈ ప్రచండుడితోనూ, దుర్మార్గుడయిన ఆ ఇందీవరుడితోను చేతులు కలిపి నువ్వింతటి సాహసానికి పాల్పడ్డావు. అయినప్పటికీ మించి పోయింది లేదు. మీరీ యాగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వర్తించలేరు" అంటూ గంభీరంగా పలికాడు వికృత రూపంలో వుండే ధర్మపాదుడు.



అంతటితో యాగం నిర్వర్తిస్తున్న ప్రచండుడు తన మంత్రదండాన్ని పైకి ఎత్తబోయాడు. కానీ ధర్మపాదుడిని అతడు ఏమీ చేయలేడు.

ధర్మపాదుడు తన కుడిచేయి ముందుకు చాచగానే ఆ మంత్రదండం "ఫెడేళ్" మంటూ ఎగిరి ముక్కలయింది. ప్రచండుడి క్షుద్రశక్తులతోబాటు కొన్ని దివ్యశక్తులు సయితం ఆ మంత్రదండం ఎగిరిపోగానే అదృశ్యమయాయి. సాధారణ వ్యక్తిలా వుండిపోయాడు ప్రచండుడు. కంగారుపడ్డ కాపాలకుడు తన కుమార్తె జ్వాలను వెంటబెట్టుకుని పారిపోడానికి ప్రయత్నించాడు.

"కాపాలకా అగు! ఇన్ని అనర్థాలకు మూలకారకుడివి నువ్వు.... నువ్వు కూడా తగిన శిక్ష అనుభవించక తప్పదు" అంటూ ఏదో మంత్రాన్ని ఉచ్చరించగానే జ్వాలతో సహా అతడు అతి నీచమయిన రాబందులా మారి ఆ మందిరం లోంచి శూన్యంలోకి ఎగిరిపోయాడు.

ఇక అక్కడ ఒక్క క్షణమయినా ఆలస్యం చేయకుండా అదృశ్యుడయాడు ధర్మపాదుడు. అతడు తన స్థావరం చేరే సరికి యువరాజుతో సహా అందరూ అక్కడే సమావేశమయి వున్నారు.

"రాకుమారా! త్వరగా బయలుదేరండి! ఉజ్జయినీకి ఉత్తర దిశలో రెండు ధనుషుల దూరంలో వుంది ప్రాచీన

కాళీ ఆలయం. ఆ ఆలయంలోని భూగృహంలోనే వుంది కాళీ విగ్రహం. ఇందీవరుడు మనల్ని నిరోధించక ముందే మీరటు బయలుదేరండి విక్రమసింహా! మీరు తక్షణం రక్తదంతుడిని ఎదుర్కొండి" ధర్మపాదుడి మాటలు పూర్తిగాక ముందే ఆ ప్రదేశం అంతా కంపించేలా వినవచ్చింది భయంకర వికటాట్టహాసం.

"ధర్మపాదా! నువ్వింతకాలం రహస్యంగా ఆ దేవీదయ వలన వుండిపోగలిగావు, అంతేగాదు నీ వంశస్థుడయిన ఆ భేతాళుడు పరోక్షంగా నీకు సాయం చేసాడని యిపుడే గ్రహించాను. ప్రచండుడిని, కాపాలకుడిని నిర్వీర్యులు గావించిన త మాత్రాన నవనిధులను మీరు పొందలేరు, నీకు శాప విముక్తి అంటూ ఎప్పటికీ కాకూడదు, ఈ ఇందీవరుడున్నంత వరకు నువ్వు అల్పుడవే" ప్రళయ గంభీర వాక్కులు ప్రతిధ్వనించాయి ఆ గుహ ప్రాంతంలో.

"రాకుమారా! మీరందరూ వెళ్ళండి! ఆ యిందీవరుడు యీ చోటులోంచి కదలకుండా నేను నిరోధించగలను. మీరు దయచేసి వెళ్ళండి" అంటూ అదృశ్యుడయ్యాడు ధర్మపాదుడు.

ఒక్క క్షణం తరువాత భయంకరమయిన వికటాట్టహాసాలతోను గర్జనలతోను ఆ ప్రాంతం కంపించసాగింది. వెంటనే యువరాజు తనవారందరితో కలసి ఉజ్జయినికి ఉత్తరంగా బయలుదేరాడు



ఇక్కడ ధర్మపాదుడికీ ఇందీవరుడికీ దారుణమయిన పోరాటం మొదలయింది ఆ పోరాటం క్షణక్షణానికి తీవ్ర రూపం దాల్చడం మొదలు పెట్టింది.

పురాతన కాళీ ఆలయంలోకి ప్రవేశించిన విజయుడు అక్కడి బలిపీఠాన్ని పయితం బద్దలుచేసి ఆ రజితఫలకం సాధించాడు,

అతనివద్ద ఉన్న మూడింటిని కలపగానే నవనిధుల రహస్యం బయటపడింది.

"ఈ ఆలయంలోని కాళీ విగ్రహాన్ని పడగొట్టితే నవనిధులు నిక్షిప్తమై ఉండే మందిరంలోకి దారి ఏర్పడుతుంది. అక్కడవున్న దేవీ వరప్రసాదితమైన మంత్ర జల సాయంతో ఆ నిధులు స్వాధీనం చేసుకోవలసి ఉంటుంది" అని గంభీరంగా చదివాడు విజయుడు.

తక్షణం కార్య రంగంలోకి దిగాడు అతడు అతడు తక్కిన యువతులు ముగ్గురూ నవనిధులున్న మందిరంలోకి ప్రవేశించారు.

"ప్రియా! ముందు ఆ వరప్రసాదితమయిన మంత్ర జలాన్ని అందుకో" హెచ్చరించింది నవమోహిని. ఆ మంత్రజల ప్రభావంతో ఆ నవనిధులను తన ఆధీనం చేసుకుని దివ్యకాంతలతో కలిసి ధర్మపాదునివద్దకు బయలు దేరాడు విజయుడు.

అదివరకే రక్తదంతుడిని అంతంచేసి రాజ్యాన్ని ఆక్రమించుకొని వున్నాడు విక్రమసింహుడు.

"వచ్చావా రాకుమారా! వెంటనే నీవద్దవుండే మంత్రజలాన్ని ఈ పీడుడిమీద పడేలా వెదజల్లు. అలాగే నా మీద కూడా చిలకరించు" ధర్మపాదుడు కంపిత స్వరంతో పలికాడు.

ఒక్కక్షణం తర్వాత ఆ విధంగా విజయుడు చేయడంతో వెర్రిగా కేకలు పెడుతూ బూడిద రాశిగా మారిపోయాడు ఇందీవరుడు జ్వాలాద్వీపం అదృశ్యమయింది. గంధర్వ లోకంలో రాజదంపతులు విముక్తులయ్యారు.

అందరూ ఉజ్జయినీ చేరుకొనేశారు. ఈలోగా నాగలోకం నుండి నాగరాజు దంపతులు గంధర్వలోకంనుండి గంధర్వ దంపతులు భూలోకం చేరుకున్నారు.

ఒక శుభముహూర్తంలో విజయుడికి దివ్యకాంతలు ముగ్గురితో అతి వైభవంగా వివాహం జరిగిపోయింది, అదే ముహూర్తంలో కలు